ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY


ఖమ్మం

16

శనివారం 6 జనవరి 2018

శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 14





కూలుతున్న ఆశల సౌధం..!

- అమెరికా కలను చెదరగొడుతున్న 'ట్రంప్ బూచి'
- హెచ్1బీ వీసా నిబంధనలు కఠినతరం చేయడమే కారణం
- ఉమ్మడి జిల్లావాసుల్లో ఆందోళన

అమెరికా.. డాలర్ల దేశం. మనవాళ్లు చదువుకునేందుకు.. ఉపాధి పొందేందుకు వలస వెళ్లే దేశం. నిన్నమొన్నటి దాకా శ్వేత సౌధం ఆశల సౌధంగానే కన్పించేది. సిలికాన్ వ్యాలీ రెడ్‌కార్పెట్ పరిచేది. రారమ్మని స్వాగతం పలికేది. కానీ ట్రంప్ అగ్రరాజ్యాధిపతి అయ్యాక పరిస్థితి తలకిందులైంది. స్వదేశీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. హెచ్1బీ వీసాపై నిబంధనలు కఠినతరం చేసింది. దీంతో మనవాళ్లల్లో ఆందోళన మొదలైంది.

- ఆంధ్రజ్యోతిప్రతినిధి, ఖమ్మం/కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో

- ఉమ్మడి జిల్లా నుంచి విదేశాల్లో ఉన్నవారు 40 వేల మంది
- చదువులకోసం వెళ్లినవారు 25వేల మంది
- ఏటా వెళ్లేవారు 5వేలమంది
- పాస్‌పోర్టుకోసం దరఖాస్తు చేస్తున్నవారు 13 వేల మంది



పనులు చేయకుంటే ఎలా సార్..?

- పెండింగ్ పనులు, ధ్రువపత్రాల మంజూరుపై ఖమ్మం కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు
- బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా..? అంటూ కమిషనర్ వ్యాఖ్య
- కంగుతిన్న కార్పొరేటర్లు

14



యాసంగి ఆశాజనకం

- 43,994 హెక్టార్లకుగాను 18వేల హెక్టార్లలో పంటలు
- గతేడాది కంటే జిల్లాలో పెరుగుతున్న వరి, మొక్కజొన్న సాగు
- ఫిబ్రవరి మొదటి వారంలోపు పూర్తి స్థాయికి... రబీకి పుష్కలంగా నీరు...

14


దొంగల దోపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాద్రిలో నేత్రపర్వంగా

దొంగలదోపు

- కళ్లకుకట్టిన తిరుమంగై ఆళ్వార్ చరిత్ర
- ఆసక్తిగా తిలకించిన భక్తులు

2


తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న చిన్నారులు

కట్టుకున్నోడే కడతేర్చాడు

- జల్సాలకు అడ్డొస్తోందని కిరాతకం
- భార్యను కిడ్నాప్ చేసి.. మెడకు చున్ని బిగించి హత్య
- భద్రాద్రి జిల్లా ఇల్లెందులో దారుణం.. మృతురాలు ఖమ్మం జడ్పీలో టైపిస్టు
- పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

6


పద్మ (ఫైల్)

ఆటోస్టార్టర్లతో భూగర్భజలాలు వృథా



- స్వచ్ఛందంగా తొలగింపు
- అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్, వ్యవసాయశాఖలు, రైతుసమన్వయ సమితులు

7

ఆధ్యాత్మికం


రాపత్తు సేవ నిర్వహిస్తున్న దృశ్యం

నేత్ర పర్వంగా దొంగల దోపు

భద్రాచలం, జనవరి 5: భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా భద్రాద్రి రామయ్యకు శుక్రవారం రాత్రి దొంగల దోపుఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి దొంగల దోపోత్సవాన్ని నిర్వహించగా వందలాదిమంది భక్తులు ఆహ్లాదకరంగా తిలకించారు. తిరుమంగై ఆళ్వార్ చరిత్రకు సంబంధించిన ఈ ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సమయంలో పరకాలుడు వేషధారి శంఖు, చక్రాలు, గొడుగు చోరీ చేయగా వాటిని భటులు స్వాధీనం చేసుకొని స్వామి వారి ముందు నిందితుడిని ప్రవేశపెడతారు. ఈ సమయంలో నిందితుడు తప్పు ఒప్పుకొని స్వామి వారిని క్షమించమని కోరతాడు. ఈ క్రమంలో పెరయ తిరుముడిలోని తొలి పది పాశురాలను అనుసంధానం చేసి పరకాలుడు వేషధారుడికి, భటులకు సన్మానం చేస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వైదిక సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి విశ్రాంతి మండపంలో రాపత్తు సేవ నిర్వహించారు.


పరకాలుడి వేషధారి నృత్యం

శబరి యాత్రలో చిన్నపిల్లలు (మణికంఠ స్వాములు) తప్పిపోతారనే చింత ఇక అక్కరలేదు. అయ్యప్ప సన్నిధిలో కేరళ ప్రభుత్వం ప్రత్యేక 'ఆర్ఎఫ్ఐడీ' వ్యవస్థను ఆరచణలోకి తెచ్చింది. నీరు, నిప్పు, వాతావరణ పరిస్థితులు ప్రభావింతం చేయలేని రేడియో ట్యాగ్‌లు చిన్నారులకు రక్షగా నిలుస్తున్నాయి. మెడలో ధరించడానికి వీలున్న ఈ సాంకేతిక పరికరాలను ఉచితంగా అందజేస్తున్నారు. జన ప్రవాహంలో ఎక్కడున్నా గంట వ్యవధిలో చెంతకు చేర్చే 'కంకణాల'పై ప్రత్యేక కథనం..

- అశ్వారావు పేట రూరల్



శబరిమలై యాత్రలో చిన్నారులకు..

రక్షణ కవచాలు

పంబ పోలీస్ స్టేషన్‌లో ట్యాగ్‌లు
చిన్నారులు తప్పిపోకుండా చర్యలు
రేడియోధార్మిక విధానంలో గుర్తింపు

తెలుగు రాష్ట్రాల నుంచి 41రోజుల పాటు కఠోర దీక్షలు చేసిన అయ్యప్ప మాలాధరులు వేలాది కిలో మీటర్లు ప్రయాణించి మణికంఠుడి దర్శనానికి వెళతారు. ఏటేటా ఈసంఖ్య పెరుగుతూనే ఉంది. ఇక యాత్రలో భాగంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్నపుడు, అనుకోని సంఘటనలు ఎదురైనపుడు కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన చిన్నారులు తప్పిపోతున్నారు. ప్రతీ సంవత్సరం వేలాది ఫిర్యాదులు పోలీసులకు అందుతున్నాయి. తప్పిపోయిన చిన్నారులను వెతకటం కుటుంబసభ్యులకు, పోలీసులకు కష్టమవుతోంది. కొందరు పిల్లలు కనిపించకుండా పోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. కొందరి కుటుంబాల్లో యాత్ర కాస్తా విషాదయాత్రగా మారాయి. ఈనేపథ్యంలో శబరిమలై యాత్రకు వచ్చే చిన్నారుల క్షేమమే ధ్యేయంగా కేరళ పోలీస్ యంత్రాంగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. యాత్రకు వచ్చిన 14ఏళ్లలోపు చిన్నారులు తప్పిపోయిన సమయంలో ఎక్కడ ఉన్నా వారిని తల్లిదండ్రులకు అప్పగించేలా పటిష్ట చర్యలు చేపట్టింది. వోడాఫోన్ సౌజన్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు.



చిన్నారులకు ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్స్

కేరళ పోలీసు శాఖ పంబలో యాత్రకు వచ్చే చిన్నారులకు రేడియో ఫ్రిక్వెన్సీ ఐడెంటిఫికేషన్(ఆర్ఎఫ్ఐడీ) ట్యాగ్‌లను అందజేస్తుంది. కొద్దిరోజుల క్రితం అయ్యప్ప ఆలయ కింది భాగంలోని పంబ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. యాత్రకు వచ్చే చిన్నారులకు పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా గుర్తింపు కార్డుమాదిరిగా ఒక ట్యాగ్‌ను అందిస్తారు. ఇది ఆరు కిలోమీటర్ల దూరం వరకు పనిచేస్తుంది. పంబ నుంచి సన్నిధానం వరకు చిన్నారులు ఎక్కడ ఉన్నా ఇట్టే గుర్తించవచ్చు. ఇందులో ప్రత్యేకంగా తయారుచేసిన చిప్‌ను ఉంచుతారు. దీనికి సంబంధించిన సమాచారం పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసి ఉంటుంది. పిల్లలు తప్పిపోయిన సమయంలో తల్లిదండ్రులు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే చిన్నారుల ఆచూకిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగిస్తారు.



ట్యాగ్ పొందే విధానం ఇలా

శబరిమల యాత్రకు బయలుదేరిన వ్యక్తులు ఎవరైనా తమ వెంట చిన్నారులు ఉంటే ముందుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలి. అక్కడ తమ పేర్లు నమోదు చేయించుకోవాలి. చిన్నారులు ఎంతమంది ఉంటే వారికి ట్యాగ్‌లు అందిస్తారు. ఆయా ట్యాగ్‌లోనే పేరు, చిరునామా, మొబైల్ నెంబరుసంఖ్య ఇలా సమగ్ర సమాచారం క్రోడీకరించిన మీదటే చిన్నారులకు ట్యాగ్‌లను అందిస్తారు. పోలీసులు అందించే ఈట్యాగ్‌లు పంబ పోలీస్‌స్టేషన్ నుంచి ఆరు కిలోమీటర్ల వరకు పనిచేస్తాయి. అంటే పంబ నుంచి అయ్యప్ప సన్నిదానం వరకు ఉండే ఆరు కిలోమీటర్ల దూరంలో చిన్నారులు ఎక్కడ ఉన్నా ఇట్టే గుర్తించవచ్చు. చిన్నారులు తప్పిపోయి పోలీస్‌స్టేషన్‌కు వచ్చినా ట్యాగ్‌లో ఉన్న సమాచారం ఆధారంగా కుటుంబసభ్యులకు తెలియజేస్తారు. యాత్ర ముగిసిన తరువాత తిరుగు ప్రయాణంలో వాటిని అప్పగించాల్సి ఉంటుంది.

పోలీసుల సమయం ఆదా..

అయ్యప్ప దర్శనానికి వెళ్లే భక్తులలో చిన్నారులు ఒకరు తప్పిపోయినా చెప్పలేనంత ఇబ్బందిగా ఉంటుంది. నూతనంగా అమలుచేస్తున్న ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్ అందజేత ద్వారా పంబ పోలీస్‌స్టేషన్ నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఎక్కడ ఉన్నా ఇట్టే పట్టుకోవచ్చు. ఇది అంతా గంట వ్యవధిలోనే పూర్తవుతుంది. అంటే ట్యాగ్స్ విధానం ద్వారా పోలీసుల సమయం వందకు వందశాతం ఆదా అయి భక్తుల రక్షణలో ఉంటారు. మొత్తంగా పంబ పోలీసులు అందజేస్తున్న ట్యాగ్స్ ద్వారా తెలుగురాష్ట్రాల నుంచి వెళ్లే లక్షలాది మందికి చిన్నారులు తప్పిపోయారనే బాధ లేకుండా సంతోషంగా యాత్రను ముగించుకుని ఇంటికి చేరతారు.

మా నాన్నే నాకు ఆదర్శం..

జంగం బాలకృష్ణ, ఎస్‌బీఐ మేనేజర్, ముదిగొండ

● ముదిగొండ



రోజు ఉదయాన్నే టిఫిన్ బాక్స్ పట్టుకుని పనికోసం అడ్డామీదికి పోయేవాడు. పని దొరికిదే ఆరోజు సరుకులు కొనుక్కొచ్చేవాడు. లేకపోతే అంతే సంగతి. బడికి వెళ్లే నేను నాన్న సాయంత్రం నాకోసం ఏం కొనుక్కొస్తాడా అని ఎదురు చేసేవాణ్ని. చేతిలో తినుబండారాల పొట్లం కనిపిస్తే..సంబరమే.. అని తన స్వగతాన్ని వివరించారు ముదిగొండ ఎస్‌బీఐ మేనేజర్ జంగం బాలకృష్ణ. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట్లు మీకోసం..

నా రియల్‌హీరో మా నాన్నే

ఎన్ని కష్టాలెదురైనా మాకెవరికీ తెలియనివ్వకుండా చదువుల్లో ప్రోత్సహించారు. పండుగలకు తాను పాత దుస్తులు వేసుకున్నా.. మాకు కొత్తదుస్తులు కొనేవారు. బాగా చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని నాకు ప్రేరణ కల్గించారు.

మేస్త్రీ కుటుంబం

మాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు గ్రామం. నాన్న జంగం నాగేశ్వరరావు సుతారి మేస్త్రీ. అమ్మ ముత్యాలమ్మ. ఇద్దరు సోదరులు పలు వ్యాపారాల్లో ఉన్నారు. నా సతీమణి శ్రీలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

క్లర్కు నుంచి మేనేజర్ వరకు..

పదోతరగతి వరకు ఇల్లెందు హైస్కూల్లో, హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ పూర్తిచేశాను. బీటెక్ రంగాజిల్లా జిల్లా ఏబీఐఎఫ్‌టీలో, ఎంబీఏ పూర్తిచేశాను. ఈ సమయంలోనే 2009లో ఎస్‌బీఐ బ్యాంకు క్లర్క్‌గా ముకుందాపురంలో ఉద్యోగం వచ్చింది. ఆతర్వాత విజయవాడ, నందిగామ, హైదరాబాద్‌లో ప్రస్తుతం ముదిగొండ ఎస్‌బీఐ మేనేజర్‌గా పనిచేస్తున్నా.

ప్రతీ పుస్తకంలో కొత్తదనం..

పుస్తకాలు చదవడం ఎంతో ఇష్టం. ఏకబిగిన చదివే అలవాటుంది. అప్పుడప్పుడు టీవీ చూస్తుంటా. చదివిన పుస్తకాల రచయితల పేర్లను రాసుకోవడం అలవాటు.

స్నేహితులెక్కువే..

పాఠశాల, కళాశాల మిత్రులు అంతా టచ్‌లోనే ఉన్నారు. సమయం దొరికిన ప్రతీసారీ క లుస్తుంటా. పదో తరగతిలో గ్రూప్ స్టడీస్ చేసేవాళ్లం. మిత్రులంతా ఒకరి పుస్తకాలు మరొరకం చదివేవాళ్లం. కాలేజీకి వచ్చాక లైబ్రేరీని బాగా ఉపయోగించుకున్నా.

9న నిరుద్యోగ యువకులకు ఇంటర్వ్యూలు

భద్రాచలంటౌన్, జనవరి 5: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకు లకు అప్రెంటీస్ శిక్షణ కల్పించే నిమిత్తం ఈ నెల తొమ్మిదో తేదీన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ అధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. ఎనిమిది వేల స్టైఫండ్ ఇస్తారని వివరించారు. 18-24మధ్య వయస్సుం డి ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ నెల 9న ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. వివరాలకు 91000 26084, 87906 16260 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలి

- నియామకాలు చేపట్టకపోతే సీఎం కేసీఆర్‌కు ఓటమి తప్పదు
- విద్యార్థి సంఘాల నాయకులు
- బస్సు యాత్రకు ఖమ్మంలో స్వాగతం



యాత్రకు స్వాగతం చెబుతున్న స్థానిక విద్యార్థి సంఘాల నేతలు

ఖమ్మం అర్బన్, జనవరి 5: రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలను ప్రకటించి వెంటనే భర్తీచర్యలు చేపట్టక పోతే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఓటమి తప్పదని విద్యార్థి సంఘాల రాష్ట్ర నేతలు హెచ్చరించారు. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సాధన సమితి చేపట్టినబస్సు యాత్ర శుక్రవారం ఖమ్మం నగరంలో ప్రవేశించింది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఐ, డీవై ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీవైవెల్, ఏఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి సంఘాలు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఘనంగా స్వాగతించాయి. అనంతరం నగరంలో విద్యార్థి నేతలు ర్యాలీ నిర్వహించారు.. అనంతరం డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకిరాగానే నీళ్లు, నిధులు, నియమాకాలను చేపడతామన్న హామీని నెరవేర్చాలన్నారు. ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవై ఎల్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, టీవీవీ రాష్ట్ర కార్యదర్శులు, సీవై పుల్లయ్య, శివరామకృష్ణ, బోయిన పుల్లారావు, కోట రమేష్, ఎం.సందీప్ మాట్లాడారు. అధికారంలోకి రాగానే లక్షన్నర ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు కేవలం 17 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే ప్రజలు, నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు.. జిల్లా విద్యార్థి నేతలు రమేష్,నాగరాజు, సురేష్, ఆజాద్, రామకృష్ణ, జె. రంజిత్, రాంబాబు, బషీర్, కర్ణకుమార్, శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లెక్క నేడు ఖరారు

మంత్రి జూపల్లితో హైదరాబాద్‌లో జిల్లా డీఆర్‌డీఏ అధికారుల రివ్యూ

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 5: జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం లెక్క శనివారం ఖరారు కానుంది. పంచాయతీరాజ్, గ్రామీణాబివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కమిషనర్ నీతుప్రసాద్ హైదరాబాద్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో రివ్యూ నిర్వహించనున్నారు. గత సంవత్సరంలో నిర్వహించిన ప్రగతితో పాటు 2018-19 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం, ఇందిర జలప్రభ, వాటర్ షెడ్, పట్టణ, గ్రామీణ మౌలిక సౌకర్యాలు, హారితహారం పథకాలుపై ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించను న్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఉపాధి పనులపై కార్యచరణను జిల్లా అధికారులకు ఇప్పటికే రూపొందించారు. మంత్రి, కమిషనర్ సూచనల మేరకు పలు మార్పులతో 2018-18 కార్యచరణ ఖరారు చేయనున్నారు. దీంతో శని వారం హైదరాబాద్‌కు డీఆర్‌డీవో వీ మురళీదర్‌రావుతో పాటు అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ తళ్లూరి ఇంధుమతి, ఇతర అధికారులు సమావేశానికి వెళ్లారు.

సాగర్‌కాల్వపై కేఆర్ఎంబీ బృందం పరిశీలన

కూసుమంచి, జనవరి 5: నాగార్జునసాగర్ ఎడమకాల్వలో ప్రవహిస్తున్న నీటి పరిమాణాన్ని కేఆర్ఎంబీ(కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు) అధికారుల బృందం శుక్రవారం లెక్కించింది. పాలేరు జలాశయం ఇన్‌ఫాల్ రెగ్యులేటర్ల వద్ద జలాశయంలోకి ఎంత నీరు వస్తున్నది, అవుట్‌ఫాల్ రెగ్యులేటర్‌ల వద్ద ఎంత నీరు దిగువకు విడుదల చేస్తున్నది అధికారులు లెక్కించారు. నీటిలో హైడ్రో బోటు పరికరాన్ని దించి ఈలెక్కింపు చేపట్టారు. నీటిప్రవాహంలో ఎక్కడ, ఎంత వృథా అవుతున్నదో లెక్కించారు. వివరాలు ఎన్ఎస్‌పీ వెబ్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేఆర్ఎంబీ కన్వీనర్ ఆనంద్, కో కన్వీనర్ రమేష్, ఎన్ఎస్‌పీ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ అక్బర్‌బాష, ఏఈ ఈ నరేందర్ తదితరులు ఉన్నారు.



నీటిప్రవాహన్ని పరిశీలిస్తున్న అధికారులు

ముగిసిన న్యాయవాద సంక్షేమసంఘ ఎన్నికలు

- నేడు చైర్మన్ ఎన్నిక

ఖమ్మం లీగల్, జనవరి 5: గత పదిరోజులుగా ఖమ్మం న్యాయవాద సొసైటీకి జరిగిన ఎన్నికల ప్రచారం శుక్రవారం పోలింగ్‌తో ముగిసింది. ప్రచారంతో హోరెత్తించిన అభ్యర్థుల భవితవ్యం తేలింది. మొత్తం 314 మంది సభ్యులున్న సొసైటీ సభ్యులు 305 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. 12 మంది డైరెక్టర్లు గెలుపొందారు. గోగుల బ్రహ్మయ్య, బారురఆమయ్య, కొండపల్లి జగన్మోహన్‌రావు, యడ్లపల్లి రమేష్, పటాన్ అమీర్‌ఖాన్, పాముల దానయ్య, కే. రాజశేఖర్‌రెడ్డి, కొత్తా వెంకటేశ్వరరావు, సరిత, అనంత కోటేశ్వరరావు, వూటుకూరు శ్రీనివాస చంద్రశేఖర్, పసుపులేటి శ్రీనివాసరావు గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారి వరప్రసాద్ ప్రకటించారు. గెలుపొందిన డైరెక్టర్ల న్యాయవాదులు అభినందించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పదిగంటలకు చైర్మన్, మిగతా బోర్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియ నిర్వహించనున్నారు. నామినేషన్ల స్వీకరణ అనంతరం మధ్యాహ్నం చైర్మన్ ఎన్నిక జరగనుంది. గోగుల బ్రహ్మయ్య, కొత్తా వెంకటేశ్వరరావు రేసులో ఉన్నారు. ఇరువర్గాలు హోరాహోరిగా తలపడుతున్నాయి.

డోలమైట్‌ను ప్రైవేట్ పరం చేయొద్దు...

- కార్మికుల సమస్యను పరిష్కరించాలి
- మాధారం మైన్స్ ఎదుట ఆందోళన



ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

కారేపల్లి, జనవరి 5: మండల పరిధిలోని మాధారం డోలమైట్ మైన్స్‌ను ప్రైవేట్ పరం చేయొద్దని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ మైన్‌లో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. యాజమాన్యం సంస్థను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఆ యోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. మైన్స్ మెయిన్ గేటు వద్ద జరిగిన ఈ ఆందోళనలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ మైన్స్‌లో సంస్థ ఉత్పత్తి యంత్రాలను మాదారంలో సమకుర్చాలని, ఇక్కడే సొంత గనుల ఏర్పాటుకు యాజమాన్యం కృషి చేయాలని కోరారు. పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైన్స్‌లో కార్మికులకు సరైన వైద్యసేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలసుకున్న మైన్స్ అధికారులు కార్మికుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు. డిమాండ్లను నెరవేర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఉ ఆందోళన విరమించారు. నిరసనలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు నర్సింహరావు, గుర్రం వెంకటేశ్వర్లు, వీరు నాయక్, కొల్లి వీరయ్య, బాలాజీ, కేవీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి
- పాల్గొన్న సీపీ, అడిషనల్ డీసీపీ

ఖమ్మం క్రైం, జనవరి 5: నేర పరిశోధనలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని డీజీపీ మహేందర్‌రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేరాలను నియంత్రించటంతోపాటు కేసుల పరిష్కారం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. నేరం జరిగిన వెంటనే నేరస్థులను గుర్తించే విధంగా పోలీస్ స్టేషన్ల వారీగా గత పదేళ్ల నేరస్థుల, వారి నేరాల జాబితాను రూపొందించాలన్నారు. జాబితాకు తయారీకి అవసరమైన పోలీస్ బృందాలను నియమించుకోవాలన్నారు. నేరస్థుల వివరాలను వారి ఫొటోతో ఆన్‌లైన్ చేయాలన్నారు. 54 రకాల పోలీస్ సేవలను ఒక యాప్‌లో ఇటీవల ప్రారంభించిన టీ ఎస్ కాప్ అప్లికేషన్‌పై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, అడిషనల్ డీసీపీ కె. సురేష్‌కుమార్ తోపాటు, ఏసీపీలు గణేష్, రాజేష్, శ్రవన్ కుమార్, నరేష్ రెడ్డి, సదా నిరంజన్, విజయ్‌బాబు, సత్యకుమార్, తదితర సీఐలు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్, అధికారులు(ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న డీజీపీ

ఉపకార వేతనాల్లో గందరగోళం వద్దు

ఎస్సీ కార్పొరేషన్ డీడీ సత్యనారాయణ

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 5: ప్రభుత్వం ఎంతో ఉన్నత ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేస్తుంటే కళాశాలల బాధ్యతారాహిత్యం కారణంగా గందరగోళం జరుగుతుందని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఎస్సీ వెల్ఫేర్ ద్వారా మంజూరు జరిగే ఉపకార వేతనాలు నూతన మార్గదర్శకాలపై శుక్రవారం అంబేద్కర్ భవనంలో కళాశాల ప్రిన్స్‌పాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలకు విడివిడిగా శాఖలను కేటాయించినా కొన్ని కళాశాలల వారు అన్నింటిని ఎస్సీ వెల్ఫేర్‌కు పంపుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఉపకార వేతనాలను దరఖాస్తులు చేసిన తర్వాత వాటి జీరాక్స్‌లను ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయానికి పంపక పోవటంతో ఉపకార వేతనాలు విడద ల్లో జాప్యం జరుగుతుందన్నారు. 2015-16కు సంబందించిన తు ది నివేదికలను కళాశాలలు పంపటం లేదని ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలలు సైతం తమ వద్ద ఉన్న విద్యార్థులకు ముందుగా ఉపకార వేతనాలను అందించేందుకు ఎప్పటికప్పుడు నివేదికలను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ డబ్ల్యూవో, పర్యవేక్షకులు మల్సూర్, ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీడీ సత్యనారాయణ

ఎంఈఎఫ్ ఉద్యోగుల నిరసన

కల్లూరు, జనవరి 5: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ కల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ వర్గానికి చెందిన ఉద్యోగులు ముఖానికి నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఎఫ్ మండలాధ్యక్షుడు ఎ.జయరాజు, కిన్నెర ఆనందరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, రాము, చిన్నవెంకటేశ్వర్లు, గుర్రం సుధీర్ పాల్గొన్నారు.



సింగరేణి మన్ను అక్రమార్కులపాలు

- యథేచ్ఛగా మట్టి తోలకాలు
- అనుమతులు ఒకరికి, లాభం మరొకరికి
- రియల్‌ఎస్టేట్‌కు మట్టి రవాణా
- తమదృష్టికి రాలేదంటున్న అధికారులు

సత్తుపల్లి రూరల్, జనవరి 3: సింగరేణి ఉపరితల గనిలోనుంచి వెలికితీసిన మట్టిని కొందరు అక్రమార్కులు రాజమార్గంలో అమ్ముకుంటున్నారు. గని ఉపరితలం నుంచి వెలికితీసిన మట్టికి ఎంతో నాణ్యత ఉండడంతో పాటు మంచి పటుత్వం ఉంటుంది. కొద్దిరోజులుగా వేలాది ట్రక్కుల మట్టిని అక్రమంగా రవాణాచేసి సొమ్ము చేసుకుంటున్నారు. సత్తుపల్లిలోని జలగం వెంగళరావు ఉపరితల బొగ్గు గని నుంచి మట్టి తోలకాలు ఎక్కువగా సాగుతున్నాయి. కొందరు ఇదే అదనుగా భావించి రాజమార్గంలోనే యథేచ్ఛగా మట్టితోలకాలు సాగిస్తున్నారు.

పర్మిషన్లు ఇచ్చింది వీరికి....

సత్తుపల్లి పట్టణ శివారులోని వెంగళరావునగర్ పార్కు వద్ద ఉన్న దేవాలయ సముదాయాలకు, ఖమ్మం రహదారిలోని జ్యోతినిలయం పాఠశాల ఎదురుగా ఉన్న మదర్సాకు, ఎస్టీ వసతి గృహానికి, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని గుంతలను పూడ్చి చదును చేసేందుకు అనుమతులకోసం రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను సంబంధిత నిర్వాహకులు కలిసి సింగరేణి ఓసీ నుంచి మట్టిని తోలుకునేందుకు అనుమతులు ఇప్పించాల్సిందిగా కోరారు. స్పందించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే సండ్ర సింగరేణి ప్రాజెక్టు అధికారికి మట్టి తోలుకునేందుకు అనుమతులు ఇవ్వాల్సిందిగా సూచించారు. దీంతో శివారులోని దేవాలయాల సముదాయాల రహదారికి, మదర్సాలోని గుంతలను పూడ్చేందుకు సింగరేణి అధికారులు అనుమతులు ఇచ్చారు.

రేయింబవళ్లు అక్రమ తోలకాలు...

సింగరేణి అధికారులు మట్టిని తోలుకునేందుకు అనుమతులు ఇచ్చారని తెలిసిన కొందరు వ్యక్తులు ఇదే అదనుగా వేంసూరు రోడ్డుగుండా రేయింబవళ్లు ప్రైవేట్ వాహనాల్లో యథేచ్ఛగా మట్టి రవాణా చేస్తున్నారు. శ్రీ మెట్టాంజనేయస్వామి ఆలయ సమీపంలో సుమారు 50 ఎకరాలలో వందలాది ట్రక్కుల మట్టిని రవాణాచేసి ఎక్సవేటర్లు, ఎర్త్ మూవర్స్ సహాయంతో ఏడడుగుల మేర ఎత్తును పెంచి చదును చేస్తున్నారు. వేంసూరు రోడ్డులోని కృషి బైపాస్ రోడ్డు వెనుక ఉన్న కేపీఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ సమీపంలోని ప్లాట్లకు మట్టిని సరఫరా చేస్తున్నారు. వారం నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా షిఫ్టుల వారీగా వేలాది ట్రక్కుల మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. సత్తుపల్లిలో రియల్‌ఎస్టేట్‌కు గిరాకీ పెరగడంతో ఈఏడాది ప్రారంభంనుంచే బేరాలు నడుస్తున్నాయి. వేంసూరు రోడ్డులోని ఇళ్లస్థలాలు లోతట్టులో ఉన్నందున ఎత్తుపెంచి ఇళ్లను నిర్మించేందుకు సింగరేణి మట్టి అనుకూలంగా ఉండడంతో యథేచ్ఛగా అక్రమార్కులు మట్టి రవాణాచేస్తున్నారు. వేంసూరు, పెనుబల్లి మండలాలకు కూడా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి రవా ణాపై సత్తుపల్లిలో అధికారులు, కాంట్రాక్టర్, రాజకీయ నాయకుల అండదండలతోనే రవాణా జరుగుతోందని ప్రచారం జరుగుతోంది.

విషయం తెలియదంటున్న అధికారులు...

మట్టి అక్రమరవాణాపై సింగరేణి పీవో సంజీవరెడ్డిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా తాము దేవాలయానికి, మదర్సాకు, డిగ్రీకళాశాలకు, ఎస్టీ వసతి గృహానికి మాత్రమే తోలేందుకు అనుమతులు ఇచ్చామని, ప్రైవేట్ వ్యక్తులు మట్టిని రవాణా చేసేసంగతి తమకు తెలియదన్నారు. ప్రైవేట్ వాహనాలు సింగరేణిలోకి ప్రవేశిస్తున్నా మీదృష్టికి రాలేదా? అని ప్రశ్నించగా అనుమతి ఉన్నవారి వాహనాలను మాత్రమే అనుమతించామని, మిగతా వాహనాల గురించి తమకు తెలియదన్నారు.





టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న దృశ్యాలు, పొలాల్లోకి మట్టిని తోలుతున్న దృశ్యం



సింగరేణి మట్టితో పొలాన్ని చదునుచేస్తున్న దృశ్యం

ఈ పాస్‌తో రేషన్ సక్రమంగా అందుతుంది: తహసీల్దార్



యంత్రాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్

వేంసూరు, జనవరి 5: ఈపాస్ యంత్రాల ద్వారా రేషన్ సరుకుల సరఫరాలో అవకతవకలు జరగకుండా ఖచ్చితమైన తూకంతో లబ్ధిదారులకు అందుతాయని వేంసూరు తహసీల్దార్ ఎన్.టి.ప్రకాషరావు అన్నారు.. శుక్రవారం కందుకూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ఈపాస్ యంత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని రేషన్ దుకాణాల్లో ఈపాస్ మిషన్లను అమర్చి రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించామన్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు సర్పంచి కోటమర్తి ముత్యం, డీలర్లు రంగారావు, శ్రీనివాసరెడ్డి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే పథకాలు వర్తించవు: ఎంపీడీవో

సత్తుపల్లి రూరల్, జనవరి 5: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే ప్రభుత్వ పథకాలు వర్తించవని సత్తుపల్లి ఎంపీడీవో ఎన్.రవి అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో శుక్రవారం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించకుంటే రేషన్, కరెంట్, మంచినీరు, ఆసరా పింఛన్లు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని హెచ్చరించారు.



కరెంట్ కట్ చేస్తున్న దృశ్యం

'మాలదాసరి సామాజికవర్గానికి ఫెడరేషన్ ఏర్పాటుచేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తల్లాడ, జనవరి 5: దళిత పురోహితులైన మాలదాసరి సామాజికవర్గం వారికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేయాలని సంఘం రాష్ట్ర నేతలు కోరారు. శుక్రవారం తల్లాడలో సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ గృహంలో రాష్ట్ర నాయకుడు ఎ.వెంకటనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ధూపదీప నైవేద్య పథకంలో దళిత పురోహితులు చేసే అన్ని దేవాలయాలకు పథకం వర్తింపజేయాలని సమావేశం కోరింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో మాలదాసరి కులానికి అవకాశం కల్పించాలని సమావేశం డిమాండ్‌చేసింది. ఈసమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు తులసీదాసు, వెంకటయ్య, శివప్రసాద్, సత్యనారాయణ, యాదయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామసభలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

కల్లూరు, జనవరి 5: పంచాయతీ పరిధిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కల్లూరు సర్పంచి భరోతు సుజాత అధ్యక్షతన జరిగిన ఈగ్రామసభలో మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతోపాటుగా భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి బొలగాని తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీధర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఎస్కే మీరాబి, ఉబ్బన వెంకటమ్మ, ఆజ్మీరా రాజీ, భాస్కర్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు భరోతు రాము, యంగల వెంకటేశ్వరరావు, ఎస్‌కె.మైబూ పాల్గొన్నారు.



కల్లూరు గ్రామసభ దృశ్యం

చెన్నూరులో స్వచ్ఛభారత్

కల్లూరు, జనవరి 5: మండలంలోని చెన్నూరు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి కాకర్ల రంగారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చెట్లకు రక్షణ, ఫెన్సింగ్ నిర్మించి మొక్కలకు పాదులుతీశారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్కే.అతహర్ అలీ, హెచ్‌ఎం నున్నా కృష్ణయ్య, అధ్యాపకులు పి.వీరభద్రం పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

శ్రీనివాస	ఒక్కక్షణం
శ్రీబాలాజీ	హలో
సాయి బాలాజీ	ఎంసీఏ
శ్రీకృష్ణ	దెయ్యం ఉందా లేదా

త్రీఆర్స్ ఫలితాల పరిశీలన

పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర మానెటరింగ్ బృందాలు

సత్తుపల్లి, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో అమలౌతున్న త్రీఆర్స్(రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్) ఫలితాలను పరిశీలించేందుకు రాష్ట్రపరిశీలక బృందం సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు పాఠశాలలను శుక్రవారం సందర్శించింది. ఈసందర్భంగా పట్టణంలోని గాంధీనగర్ పాఠశాలలో రాష్ట్ర బృందం సభ్యులు పరీక్షల విభాగానికి సంబంధించిన రికార్డులు, పరీక్ష సమాధాన పేపర్లు, ప్రగతి నమోదుపత్రాలు, నోట్, పాఠ్య పుస్తకాలను, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మండలపరిధిలోని సిద్దారం యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులు చదువుకునే విధానం, పాఠశాల పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం సత్తుపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు మాధురి రచించిన వేమన భాషామృతం పాఠ్యపుస్తకాన్ని రాష్ట్ర పరిశీలకులు మల్లికార్జునశర్మకు సిద్దారం యూపీఎస్ హెచ్‌ఎం మధుసూదనరాజు అందజేశారు. ఈకార్యక్రమాల్లో ఎంఈవో రాములు, రాష్ట్ర బృందం సభ్యులు రవీంద్ర, రేజర్ల హెచ్‌ఎం వెంకటాచార్యులు, గాంధీనగర్ హెచ్‌ఎం చక్రపాణి పాల్గొన్నారు.

కల్లూరులో: కల్లూరు మండలంలోని చెన్నూరు, ముచ్చవరం, కల్లూరు ప్రభుత్వోన్నతపాఠశాల, అంబేద్కర్‌నగర్‌లోని యూపీఎస్ పాఠశాలను శుక్రవారం రాష్ట్ర మానటరింగ్ బృందం సందర్శించి ఎల్‌ఈపీ, త్రీఆర్‌ఎస్, పీఈసీ అమలు తీరుపై పరిశీలించారు. స్థానికంగా అంబేద్కర్ నగర్ పాఠశాలలో విద్యార్థుల స్థాయిని పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న కార్యక్రమాల అమలుతీరుపై వారు సంతృప్తి వ్యక్తంచేసి మండలవిద్యాశాఖాధికారి కె.రంగారావును అభినందించారు. రాష్ట్ర స్థాయి మానిటరింగ్ బృందంలో సీహెచ్ శేషు (నల్లగొండజిల్లా), కనపర్తి వెంకటేశ్వర్లు (ఖమ్మంజిల్లా) సందర్శించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు జి.మాధవరావు, ఎం.కృష్ణయ్య, టి.వెంకటేశ్వర్లు, టి.ఉమాదేవి, సీఆర్పీలు వేలాద్రి, రవీంద్ర పాల్గొన్నారు.





మల్లికార్జునశర్మకు పుస్తకాన్ని అందజేస్తున్న దృశ్యం, కల్లూరు పాఠశాలలో సూచనలు

వైరా టీఆర్‌ఎస్‌లో అసంతృప్తి జ్వాలలు!

● మూడేళ్లకే పార్టీని వీడుతున్న నేతలు

వైరా, జనవరి 5: వైరా(ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అధికార టీఆర్‌ఎస్‌లో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి జ్వాలలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రాజకీయ పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, పలుస్థాయిల్లోని నాయకులు చాలామంది ఆ పార్టీలోకి వలసవెళ్లారు. అయితే అధికారంలోకి తమ వెంట వచ్చిన వారికే ఎక్కువగా నియోజకవర్గ నేతలు ప్రాధాన్యమిస్తూ.. వేరే నేతల ద్వారా వచ్చిన వారిని విస్మరిస్తున్నారంటూ... అసంతృప్తితో ఉన్న అనేకమంది ఆ పార్టీకి రాజీనామా చేసి తమ దారి తాము చూసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా సింగరేణి(కారేపల్లి) మండలంలో చోటుచేసుకున్న రాజీనామాల పర్వం ఇంతటితో ఆగేలా కన్పించటం లేదు. ఇది అంతం కాదు ఆరంభమేనని అసంతృప్తి నేతలు చెబుతుండటం ఇందుకు బలం చేకూరుస్తోంది. రాజీనామాల పర్వానికి సింగరేణి నుంచి అంకుర్పాణ జరిగిందని త ర్వాత మిగిలిన మండలాల్లోని నేతలు అదే దారి పడతారన్న చర్చ జరుగుతోంది. సింగరేణి మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ బాణోతు దేవ్జానాయక్, టీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అయిలయ్య, పేరుపల్లి, మాదారం సర్పంచ్‌లు డి.ఈరి, డి.మంగీలాల్, సీతారాంపురం ఎంపీటీసీ సభ్యుడు బి.నర్సింహనాయక్, రైతుసమన్వయసమితి మండల కమిటీ సభ్యుడు ప్రసాద్, నాయకుడు చిన్నా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ వైఖరికి నిరసనగా తాము రాజీనామా చేశామని ప్రకటించగా.. వారిని ఎంపీ వర్గీయులు బుజ్జగించే ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఈ మండలం నుంచి ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు, నాయకులు టీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ నాయకులు కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరితో టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరేందుకు కూడా ఏర్పాట్లు చేసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలోని మిగిలిన నాలుగు మండలాల్లో కూడా కొంతమంది టీఆర్‌ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ బాటపట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైరా ఎమ్మెల్యేగా వైసీపీ నుంచి గెల్చిన బాణోతు మదన్‌లాల్ 2014 సెప్టెంబర్ ఒకటిన టీఆర్‌ఎస్‌లో చేరారు. అదేనెల ఐదోతేదీన టీడీపీకి గుడ్‌బై చెప్పి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భారీ అనుచరగణంతో టీఆర్‌ఎస్‌లో చేరారు. టీఆర్‌ఎస్‌లోకి ఎవరు ముందు వెళితే వారికే ఎక్కువ ప్రాధాన్యముంటుందని భావించిన కొందరికి ఆ తర్వాత వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండటంతో ఖంగుతిన్నారు. వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఎన్డీ, బీజేపీ సహ అన్ని పార్టీల వారు టీఆర్‌ఎస్‌లోకి క్యూకట్టారు. కాలక్రమంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటివరకు వైరా టీఆర్‌ఎస్‌లో అణగదొక్కబడుతున్న తమకు ఎంపీ బాసటగా ఉంటారని భావించి అనేకమంది ఆయన వెంట నడిచారు. దీంతో వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎంపీ వర్గీయుల మధ్య హోరాహోరీ పోరుకు తెరలేచింది. అయితే టీఆర్‌ఎస్ అధిష్ఠానం, మంత్రి తుమ్మల చొరవతో రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీలు రాజీపడ్డారు. సంధి చేసుకున్నారు. చివరికి రైతు సమన్వయసమితుల నియామకాల సమయంలో కూడా అదే జరిగింది. ఎంపీ సూచనలతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అయితే తమ ఆత్మాభిమానాన్ని చంపుకోవాల్సి వచ్చిందని ఎంపీపై ఆయన వర్గీయులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎంపీ వర్గానికి చెందిన వైరా, ఏన్కూరు, జూలూరుపాడు మండలాల్లోని కొంతమంది నాయకులు మాత్రం ఎమ్మెల్యేకు దగ్గరయ్యారు. అదే సమయంలో సింగరేణి ఎన్నికలు రావటం ఆ ఎన్నికల్లో ఎంపీ కీలకభూమిక పోషించారు. ఆతర్వాత ఎమ్మెల్యే, ఎంపీ మధ్య జరిగిన సంధి చెడిపోయిందని, ఇక అప్పటినుంచి ఎవరికివారే అన్నట్లుగా పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలదే పెత్తనమని అక్కడ ఎవరూ వేలుపెట్టేందుకు వీలులేదని అధిష్ఠానం ఆదేశించటంతో వైరాలో ఆపార్టీలోని అనేకమంది ఇమడలేని పరిస్థితులు నెలకొన్నాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో మంత్రి తుమ్మల వెంట టీఆర్‌ఎస్‌లోకి వెళ్లిన సింగరేణి నేతలు ఆయనకు అలాగే ఖమ్మం ఎంపీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. టీఆర్‌ఎస్ అధిష్ఠానం ఇప్పటికైనా పరిస్థితులు చక్కదిద్దకపోతే భవిష్యత్‌లో వైరాలో ఆపార్టీని వీడే వారి సంఖ్య మరింత పెరుగుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సిరిపురం మేజర్‌కు 130క్యూసెక్కుల నీటి విడుదలకు చర్యలు

తల్లాడ, జనవరి 5: తల్లాడ మండలంలోని సిరిపురం మేజర్ కాల్వకు 130క్యూసెక్కుల నీరు విడుదలకు ఎన్నెస్పీ ఎస్‌ఈ సాయిబాబా ఆదేశించారు. శుక్రవారం ఖమ్మంలో ఎస్‌ఈ సాయిబాబాను ఎన్నెస్పీ తల్లాడ డీసీసీబీ చైర్మన్ దిరిశాల భద్రయ్య ఆధ్వర్యంలో రైతుప్రతినిధులు కలిశారు. సిరిపురం మేజర్‌కాల్వ పరిధిలోని అన్నారుగూడెం, బిల్లుపాడు, రేజర్ల, తెలగవరం, తల్లాడ, మల్లవరం, నారాయణపురం, మంగాపురం, పినపాక గ్రామాల పరిధిలో సాగుచేసిన ఆరుతడి పంటలకు పూర్తిస్థాయిలో నీరు విడుదలకాక సాగునీరందని పరిస్థితి నెలకొందని ఎస్‌ఈకి వివరించారు. దీనికి స్పందించిన ఎస్‌ఈ సిరిపురం మేజర్‌కాల్వకు పూర్తిస్థాయిలో 130క్యూసెక్కుల నీటిని విడుదలచేయాలని కల్లూరు ఈఈ నర్సింహారావును ఆదేశించారు. ఎస్‌ఈని కలిసిన ప్రతినిధి బృందంలో మాజీ జడ్పీటీసీ తాతా భాస్కర్‌రావు, సర్పంచ్ ముప్పా మురళీధర్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు రామారావు, మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, గుంటుపల్లి వెంకటయ్య, యింజం కృష్ణార్జున్‌రావు, సీతారామయ్య ఉన్నారు.


సాయిబాబాతో చర్చలు జరుపుతున్న రైతుప్రతినిధి బృందం

గుండెపోటుతో ఎన్నెస్పీ ఉద్యోగి మృతి


మొహిద్దీన్ (ఫైల్)

కల్లూరు, జనవరి 5: కల్లూరులోని ఎన్నెస్పీ డివిజన్ కార్యాలయం పరిధిలో పంప్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఎస్కే మొహిద్దీన్(56) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. మొహిద్దీన్‌కు భార్య హసీనాతోపాటుగా కుమారుడు షాజిద్‌పాషా ఉన్నారు. మూడురోజుల క్రితం మొహిద్దీన్‌కు గుండెపోటు రాగా మెరుగైన వైద్యంకోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఆయన గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి సమాచారం అందుకున్న సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య ఫోన్‌లో కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎన్నెస్పీ డీఈ రాంప్రసాద్, కల్లూరు డివిజన్ టీఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకుడు జి.నరేష్ ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు: సీపీఎం

మధిర రూరల్, జనవరి 5: ప్రజాసమస్యల పరిష్కారంకోసం సీపీఎం నిరంతర పోరాటాలు చేస్తుందని సీపీఎం రాష్ట్రకమిటీ నాయకుడు పొన్నం వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం మధిరలోని బోడేపూడి భవన్‌లో జరిగిన సీపీఎం నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రంలో ఉన్న పాలకులు పేదవర్గాల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీపీఎం చూస్తూ ఊరుకోదన్నారు. ఈసమావేశంలో సీపీఎం డివిజన్ నాయకులు పాపినేని రాంనర్సయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మందా సైదులు, మాదినేని రమేష్, శీలం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో నారాయణ విద్యార్థులకు ప్రథమ బహుమతి

మధిర టౌన్, జనవరి 5: కృష్ణాజిల్లా వీరులపాడు మండలం జయంతిలో జరిగిన నాలుగుమండలాలస్థాయి క్విజ్ పోటీల్లో మధిర నారాయణ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతిని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ భోనగిరి నారాయణరావు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పి.స్వాతి, ఎం.రాఘదివ్య, జె.భవాని, వై.నీరజ, పి.సాయి వర్షితలు మధిర, ఎర్రుపాలెం, కంచికచర్ల, వీరులపాడు మండలాల స్థాయిలో జరిగిన క్విజ్‌పోటీల్లో ఉత్తమ ప్రతిభకనపర్చి ప్రథమబహుమతిని సాధించటంతోపాటు రూ.5వేల నగదును అందుకున్నారని తెలిపారు. వీరిని ఎంఈవో ప్రభాకర్‌తోపాటు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

డబుల్ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత

● తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు

చింతకాని. డిసెంబర్ 5: మండలపరిధిలోని బస్వాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకు తావులేకుండా పూర్తిగా పారదర్శకత పాటిస్తున్నట్లు తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో నవాబ్ పాషాతో కలిసి గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక ఇంకా రెండురోజుల వరకు పడుతుందని శ్రీనివాసరావు ఆయనకు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు సుగుణమ్మ, వీఆర్వోలు, గ్రామస్థులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారుల ఎంపిక దృశ్యం

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

తల్లాడ, జనవరి 5: తల్లాడ మండలం పినపాక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు లయన్స్‌క్లబ్ ఖమ్మం ప్లాటినమ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడాసాగ్రిని అందజేశారు. లయన్స్‌క్లబ్ ఖమ్మం జిల్లా ప్లాటినమ్ అధ్యక్షురాలు తన్నీరు శోభారాణిటి వీటిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్వనేని లక్ష్మణ్‌రావు, ప్రధానోపాధ్యాయుడు గుంటుపల్లి సతీష్‌కుమార్, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు తీగెల మోహన్‌రావు, వెంకటరెడ్డి, సాగర్‌రెడ్డి, రామారావు, వై.బుచ్చిరామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటోస్టార్ట్ తొలగింపుపై అవగాహన కార్యక్రమం

తల్లాడ, జనవరి 5: మండలపరిధిలోని బిల్లుపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోస్టార్టర్ల తొలగింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు షేక్.నాగూల్‌మీరా, నాగేశ్వరరావు, రైతుసమన్వయసమితి కోఆర్డినేటర్ జక్కంపూడి రమేష్, ఆత్మ డైరెక్టర్ సామినేని రామారావు, రైతుసమన్వయసమితి సభ్యులు దేవరపల్లి నర్సింహారావు, ఎనిక శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాసులు

తల్లాడ, జనవరి 5: డీఆర్‌డీఏ, సెర్ప్ తల్లాడ శ్రీలక్ష్మి మండల సమాఖ్య కార్యాలయంలో టీఎస్‌ఆర్టీసీ సత్తుపల్లి బస్‌డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు శుక్రవారం ఉచిత బస్‌పాసులు పంపిణీ జరిగింది. ఈకార్యక్రమాన్ని ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, జడ్పీటీసీ మూకర ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ సుందర్‌రెడ్డి, ఏపీఎం శ్రీనివాసరావు, సత్తుపల్లి డిపో ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఏ.వెంకటేశ్వర్లు, బస్‌పాసుల కమిటీ సభ్యులు తుటారి రమేష్, షేక్.పాషా, సీసీలు పాల్గొన్నారు.

సేవ చేయటం ద్వారానే నిజమైన ఆనందం: సెబాస్టియన్

మధిర టౌన్, జనవరి 5: సమాజానికి, ఇరుగుపొరుగు వారికి సేవ చేయటం ద్వారానే నిజమైన ఆనందం ఉందని ఇంగ్లాండ్ దేశానికి చెందిన సేవకుడు సెబాస్టియన్ అన్నారు. సెబాస్టియన్ తన తండ్రి అయిన వాల్టర్‌తో కలిసి మహారాష్ట్రలోని బాబాఆంటే కలకత్తాలో మదర్‌థెరిస్సాతో కలిసి పలు సేవా కార్యక్రమాల్లో గత 15సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. భరత్ విద్యాసంస్థల ఆహ్వానం మేరకు శుక్రవారం ఆయన పాఠశాలకు వచ్చి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని సేవలోనే నిజమైన ఆనందం దాగి ఉందన్నారు. ఉపాధ్యాయులు చిన్నారుల్లో సేవాభావం పెంపొందేలా మార్గదర్శకం చేయాలని సూచించారు. అనంతరం గాంధీ, మదర్‌థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బనిగండ్లపాడు చర్చి పాదర్ ఆంటోని, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్స్ కోటేశ్వరరావు, బాషా, స్రవంతి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, విజయభాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న సెబాస్టియన్

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు సెక్రటరీ నుంచి ప్రశంసలు

బోనకల్, జనవరి 5: బోనకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి శుక్రవారం గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గతనెల 20వ తేదీన పాఠశాలను చీఫ్ సెక్యూరిటీ అధికారి తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణతోపాటు విద్యార్థుల ప్రగతి, వినూత్న కార్యక్రమాల అమలు, క్రమశిక్షణ తదితర అంశాలలో పనితీరు బాగుందని ఉన్నతాధికారులకు నివేదికను పంపించారు. దీంతో ఆర్‌సీవో పుల్లయ్య, డీసీవో శారద ప్రత్యేకంగా ప్రిన్సిపాల్‌ను అభినందించారు. జ్యోతిలక్ష్మి అందరికీ ఆదర్శప్రాయమని, ఆమె సేవలను ఇలాగే కొనసాగించాలని గురుకుల పాఠశాలల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నుంచి ప్రశంసా పత్రాన్ని పొందారు. జ్యోతిలక్ష్మికి రెండునెలల్లక్రితమే అధ్యాపకురాలిగా పదోన్నతి వచ్చినప్పటికీ ఆమె పనితీరు ఆధారంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గానే కొనసాగిస్తున్నారు. గతంలో రెండు సార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డులను తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మిని తోటి సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.


ప్రశంసలందుకున్న జ్యోతిలక్ష్మి

'డెంగ్యూ, మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

చింతకాని డిసెంబర్ 5: గ్రామాలలో ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్య సిబ్బంది సీహెచ్‌వో మధుసూదన్‌రావు అన్నారు. మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పాము మరియమ్మ, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌వో మధుసూదన్‌రావు

కట్టుకున్నోడే కడతేర్చాడు

- కిడ్నాప్ చేసి హత్య
- ఇల్లెందులో కలకలం
- మృతురాలు ఖమ్మం జడ్పీలో టైపిస్టు
- నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లాపరిషత్ ఉద్యోగుల నిరసన

ఇల్లెందు, జనవరి 5: కట్టుకున్న భర్త కాలయముడయ్యాడు. మరో మహిళతో వివాహేతర సంబంధం నెరుపుతూ భార్యను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. ఈసంఘటన ఇల్లెందులో జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందులోని ఇందిరానగర్‌కు చెందిన పులిగండ్ల మల్లయ్య దంపతులకు ఏకైక కూతురైన పద్మ.(29) ఈమెను ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం తొడిదెలగూడేనికి చెందిన బండారి ప్రభాకర్‌కు 12 ఏళ్ల క్రితం ఇచ్చి పెళ్లి చేశారు. వీరికి అమ్మాయి, అబ్బాయి సంతానం. మల్లయ్య ముకుందాపురం జడ్పీఎస్‌ఎస్‌లో అటెండర్‌గా పని చేసేవాడు. విధి నిర్వహణలో ఉండగానే అనారోగ్యంతో మృతి చెందాడు. ఈనేపథ్యంలో ఏకైక కూతురైన పద్మకు కారుణ్య నియామకంలో ఉద్యోగం లభించింది. ప్రస్తుతం ఆమె ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్‌గా పని చేస్తోంది. పద్మ, ప్రభాకర్ రెండేళ్ల క్రితమే ఖమ్మంలో కాపురం పెట్టారు. ఏ బరువు బాధ్యత లేకుండా తిరిగే ప్రభాకర్ జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇదీ చాలదన్నట్టు మరో మహిళతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు.

మారతాడని.. కారు కొనిచ్చినా..

ప్రభాకర్ పెట్టే బాధలను పంటి బిగువున పద్మ భరించింది. పైగా పద్మను వేధించడం మొదలుపెట్టాడు. మారతాడేమనని కారు కొనిచ్చింది. కారును కిరాయిలకు తిప్పుతూ వచ్చిన నగదుతో జల్సాలు చేసేవాడు. పైగా పద్మను హింసించేవాడు. ఇటీవల అది శ్రుతిమించడంతో ప్రభాకర్‌ను నిలదీసింది. అయినప్పటికీ ప్రభాకర్ తన తీరు మార్చుకోలేదు. ఈక్రమంలో పద్మ తన పిల్లలతో కలిసి పుట్టింటికి ఇల్లెందు వచ్చింది. రెండు నెలలుగా ఇక్కడే ఉంటూ రోజూ విధి నిర్వహణ నిమిత్తం రోజూ ఖమ్మం వెళ్లివస్తోంది. భార్య తనను కాదని వెళ్లిపోవడంతో అక్కసు పెంచుకున్న ప్రభాకర్ గురువారం సాయంత్రం ఇల్లెందు కొలిమికొట్టం వద్ద ఖమ్మం నుంచి బస్సు దిగి ఇంటికి వెళ్తున్న పద్మను ప్రభాకర్ మరో ఇద్దరి స్నేహితుల సహాయంతో కిడ్నాప్ చేసి ఆటోలో తీసుకెళ్లాడు. ఆమె అరుస్తుండటంతో నోట్లో గుడ్డ ముక్కలు కుక్కారు. చున్నీని మెడకు బిగించి ఆటోలోనే హత్య చేశారు. చనిపోయిందని నిర్ధారించుకుని మృతదేహాన్ని మొట్లగూడెం మార్గంలోని చెట్లపొదల్లో పడేశారు. కొలిమికొట్టం వద్ద పద్మను ఆటోలో ప్రభాకర్ మరో ఇద్దరు బలవంతంగా ఎక్కిస్తున్నప్పుడు, ఆమె కాలి బూటు కిందపడింది. పైగా ఈ సంఘటనను చూసిన వారు పద్మ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈదిశగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేయడంతో భయపడిన ప్రభాకర్ పోలీసులకు శుక్రవారం లొంగిపోయాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం పోలీసులు మొట్లగూడెం వద్ద పద్మ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా మృతదేహం లభ్యమైన ప్రాంతాన్ని ఇల్లెందు డీఎస్పీ జీ.ప్రభాకర్‌రావు పరిశీలించారు. గురువారం రాత్రి గాలింపు చర్యల్లో పాల్గొన్న ఎస్‌ఐ కొమిరెల్లి నుంచి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. టేకులపల్లి పోలీస్ సీఐ దోమల రమేష్ దర్యాప్తు చేపట్టారు.



భర్తతో పద్మ(ఫైల్)



విలపిస్తున్న పద్మ తల్లి





ఘటన ప్రదేశంలో పద్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీస్, ఆసుపత్రి వద్ద బంధువులు

బోరున విలపించిన పిల్లలు, కన్నతల్లి

కూతురు పద్మను ఆమె భర్తే చంపాడంటూ వృద్ధురాలైనా పోశమ్మ విలపించారు. మృతురాలి కొడుకు జయేంద్ర, కూతురు రిషిక ఖమ్మంలోని ఒక ప్రవేట్ పాఠశాలలో 6, 5 తరగతులు చదువుతున్నారు. తండ్రి దురాగతానికి తల్లిని కోల్పోయిన చిన్నారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి చనిపోగా, తండ్రి కటకటకాలపాలు కావడం, వృద్ధాప్యం పైబడిన అమ్మమ్మ సంరక్షణే ఆ చిన్నారులకు దిక్కయింది.

జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే పరామర్శ

మృతురాలు బండారి పద్మ తన జెడ్పీ కార్యాలయంలో టైపిస్ట్‌గా పనిచేస్తూ భర్త చేతిలో హత్యకు గురైనట్లు తెలియగానే జెడ్పీ చైర్‌పర్సన్ గడిపెల్లి కవిత, సీఈవో మారుపాక నాగేశ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇతర సహోద్యోగులు ఇల్లెందుకు తరలి వచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పద్మను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీసులను కోరారు. భర్త ప్రభాకర్‌ను అతడికి సహకరించిన దుండగులను కఠినంగా శిక్షించాలని జడ్పీటీసీ చంద్ర అరుణ, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి నిర్మల, పీవైఎల్ జిల్లా కార్యదర్శి మోకాళ్ళ రమేష్ డిమాండ్ చేశారు. ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలో పద్మ కుటుంబాన్ని పరామర్శించారు.

నల్లబ్యాడ్జీలు ధరించి జడ్పీ ఉద్యోగుల నిరసన

ఖమ్మం కలెక్టరేట్, జనవరి5: బండారి పద్మ హత్య జడ్పీఉద్యోగుల్లో విషాదాన్ని నింపింది. గురువారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన పద్మ, శుక్రవారం ఉదయం తెల్లవారే సరికి హత్యకు గురైందన్న విషయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో టైపిస్ట్‌గా పనిచేసే పద్మ అందరితోనూ కలివిడిగా ఉండేవారు. శుక్రవారం ఉదయం సిబ్బంది నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమలో జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నడింపల్లి వెంకటపతిరాజు, మల్లెల రవీంద్రప్రసాద్, భానుమూర్తి, జడ్పీ పర్యవేక్షకులు పద్మావతి, శారదాదేవి, ఎంవీ రమణ, వీరబాబు,నేహ, రామకృష్ణారెడ్డి, వంశీకుమార్, రాజేష్ పాల్గొన్నారు.

గొడ్డలి తగిలి వ్యక్తి దుర్మరణం

వంట చెరుకు కోసం అడవికి వెళ్లగా ఘటన

పాల్వంచ రూరల్, జనవరి 5: గొడ్డలి తగిలి తీవ్ర గాయాలై ఓ వ్యక్తి మృతి చెందాడు. వంట చెరుకు కోసం అడవికి వెళ్లి కట్టెలు కొడుతుండగా శుక్రవారం ఈ ఘటన జరిగింది. పాండురంగాపురం గ్రామానికి చెందిన కోన వెంకటేశ్వర్లు(47) వంట చెరుకు కోసం నర్సంపేట సమీపంలోని అడవికి వెళ్లాడు. గొడ్డలితో కట్టెలు నరుకుతుండగా జారి మర్మఅవయవాలకు తగిలింది. దీంతో అక్కడిడక్కడే పడిపోవడంతో పక్కనే ఉన్న వాళ్లు గమనించారు. వెంకటేశ్వర్లును నర్సంపేట గ్రామానికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేశారు. అప్పటికే రక్తస్రావం కావడంతో అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. మృతుడికి భార్య అచ్చెమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



వెంకటేశ్వర్లు మృతదేహం

ఆర్టీసీ డ్రైవర్ హఠాన్మరణం



ఖమ్మంసాంస్కృతికం, జనవరి5: ఆర్టీసీ ఖమ్మం డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎన్.నాగేశ్వరరావు (50) గురువారంరాత్రి ఖమ్మం డిపోలోనే గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం హైదరాబాద్ డ్యూటీకి వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో ఖమ్మండిపోనకు చేరుకున్నారు. కుమారుడు ఆయన్ను ఇంటికి తీసుకెళ్లడానికి వచ్చాడు. ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. ఆర్టీసీ డీఎం సూర్యనారాయణ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎవీ గిరి సింహారావు, బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు సంతాపం తెలిపారు.

విద్యుదాఘాతంతో సింగరేణి కార్మికుడి మృతి

ఇల్లెందుటౌన్,జనవరి5: విద్యుదాఘాతం కారణంగా సింగరేణి కార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన శుక్రవారం ఇల్లెందులో జరిగింది. జేకే కాలనీలోని కార్మిక ప్రాంతమైన కాలనీలో ఎస్డీ-288 క్వార్టర్‌లో గుగులోత్ రాందాస్(45) నివాసముం టున్నారు. ఆయన శుక్రవారం ఉదయం స్నానం చేసి, తడి కండువాను ఇనుప దండెంపై ఆరవేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. భార్య మేరు బాయి వెంటనే సింగరేణి వైద్యశాలకు తరలించగా రాందాస్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. శుక్రవారం కావడంతో భద్రాచలం గుడికి వెళ్ళేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ దుర్ఘటన జరిగింది. రాందాస్‌కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమార్తెలకు వివాహం చేయగా, కుమారుడు నంద్యాలలో ఐఏఎస్ కోచింగ్ పొందుతున్నాడు. కార్మికుడు మృతి తెలుసుకున్న సింగరేణి ఎస్‌వోటూ జీఎం మల్లేల సుబ్బారావు, పర్సనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, కార్మిక సంఘం నాయకులు రంగనాథ్, జగన్నాథం వైద్యశాల వద్ద మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



రాందాస్ మృతదేహం

ప్రియుడిని చితకబాదిన ప్రియురాలు

- పోలీసులకు అప్పగింత
- నిందితుడు భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టర్

పాల్వంచరూరల్, జనవరి5: ప్రేమించాడు. ఆపై పెళ్లికి నిరాకరించాడు. దీంతో ప్రియురాలు ఆ ప్రబుద్ధుడ్ని చితకబాది, పోలీసులకు అప్పగించింది. ఈ సంఘటన శుక్రవారం పాల్వంచలో జరిగింది. పాల్వంచ మండలం దంతెలబోర గ్రామానికి చెందిన కౌవులోరి సమ్మక్కకు నాలుగేళ్ల క్రితం పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన నాగరాజుతో వివాహం జరిగింది. ఆతర్వాత వీరిద్దరు విడిపోయారు. ఆ తర్వాత మిట్టగూడెం గ్రామాల్లోని గాడిద శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. వీరిమధ్య ప్రేమ చిగురించింది. శ్రీనివాస్ భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తుండేవాడు. ఆయన సమ్మక్కను పెళ్లిచేసుకుంటానని నమ్మించాడు. దంతెలబోరలోని సమ్మక్క తల్లిదండ్రులతో కూడా మాట్లాడినట్లు తెలిపారు. అనంతర క్రమంలో ఆమె గర్భందాల్చింది. పెళ్లి చేసుకోవాలని శ్రీనివాస్‌ను ఒత్తిడి చేశారు. దీనికి ఆయన అంగీకరించలేదు. దీంతో సమ్మక్క కుటుంబ సభ్యులు పాల్వంచ రూరల్ స్టేషన్‌లో డిసెంబర్ 18న ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్రీనివాస్‌ను పిలిపించి మందలించారు. ఆ తర్వాత నుంచి శ్రీనివాస్ కనిపించకుండా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ పాల్వంచలో ఆకస్మాత్తుగా మరో యువతితో తిరుగుతుండగా సమ్మక్క, వారి తల్లిదండ్రులకు కనిపించాడు. వారు శ్రీనివాస్‌ను పట్టుకొని చితకబాదారు. పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



ప్రియుడి చొక్కా పట్టుకుని ప్రశ్నిస్తున్న ప్రియురాలు సమ్మక్క

మందుబాబులకు రూ.25వేల జరిమానా

ఖమ్మం క్రైం, జనవరి 5: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మందు బాబులకు కోర్టులో శుక్రవారం రూ.25వేల జరిమానా విధించారు. ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఖమ్మంలో తనిఖీ చేపట్టగా పదిమంది దొరికారు. మద్యంసేవించి వాహనం నడుపుతున్నట్లు తేలటంతో వారిని కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

పెళ్లికి అంగీకరించిన ప్రియుడి తల్లిదండ్రులు

ఆళ్లపల్లి,జనవరి5: ఆళ్లపల్లి మండలంలోని మైలారంలో ప్రేమించి పెళ్లికి నిరాకరించిన ఘటనలో కథకు తెరపడింది. మొన్న యువకుడు పెళ్లికి అంగీకరించాక, వారి తల్లితండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో శుక్రవారం ఆళ్లపల్లి ఎస్‌ఐ కుమారస్వామి,టేకులపల్లి సీఐ దోమల రమేష్ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు దీంతో కథ సుఖాంతమైంది.

మనువాడతానని మోసం: ఆరు నెలల జైలు

ఖమ్మం లీగల్, జనవరి5 : దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురానికి చెందిన కురసం బాబూరావుకు ఆరునెలల జైలు, రూ.10వేల జరిమానా విధించారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన కేసులో ప్రత్యేక మహిళా కోర్టు న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ శుక్రవారం తీర్పు చెప్పారు. ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. అనంతరం పెళ్లికి నిరాకరించాడు. దీంతో ఆమె దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు చార్జిషీటు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	08
వందగదుల సదనం	62	43
శ్రీరామ సదనం	18	10
టీటీడీ సదనం	26	11
సౌమిత్రి సదనం	30	16

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	06

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

ఆటోస్టార్టర్లతో భూగర్భజలాలు వృథా

- **స్వచ్ఛందంగా స్టార్టర్ల తొలగింపు**
- **అవగాహన కల్పిస్తున్న విద్యుత్, వ్యవసాయశాఖ, రైతుసమన్వయ సమితులు**

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి5: ఆటోస్టార్టర్లతో భూగర్భజలాలు వృథా అవుతాయి, తద్వారా నీటి ఎద్దడి ఏర్పడి తీవ్ర సంక్షోభానికి గురికావాల్సి వస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో పంటపొలాలు ఉన్నప్పటికీ ఆటోస్టార్టర్లతో పనిలేదని 24గంటల విద్యుత్ అందుబాటులో ఉన్నందున ఆటోస్టార్టర్లు అవసరం లేదని అధికారులు తేల్చిచెప్పారు. విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులు రైతు సమన్వయ సమితి సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తున్నారు. వారి సహకారంతో నేరుగా రైతుల దగ్గరకు వెళ్లి ఆటోస్టార్టర్లను తొలగిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఖమ్మం డివిజన్‌లో 51,938 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా 13,595 ఆటోస్టార్టర్లు ఉన్నాయి. వాటిలో 2,781 ఆటోస్టార్టర్లను విద్యుత్ శాఖ అధికారులు తొలగించగా మిగితా 10,814 ఆటోస్టార్టర్లను స్వచ్ఛందంగా, రైతుసమన్వయసమితి సభ్యులతో తొలగిస్తున్నారు. సత్తుపల్లి డివిజన్‌లో 44, 649 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, 15, 627 ఆటోస్టార్టర్లు ఉన్నాయి వాటిలో 3,099 ఆటోస్టార్టర్లను అధికారులు తొలగించారు. 12,528 ఆటోస్టార్టర్లను తొలగించాల్సి ఉంది. భద్రాచలం డివిజన్‌లో 11,471 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా 4,015 ఆటోస్టార్టర్లు ఉన్నాయి. వాటిలో 942 స్టార్టర్లను అధికారులు తొలగించారు. 3,073 ఆటోస్టార్టర్లను తొలగించాల్సి ఉంది. కొత్తగూడెం డివిజన్‌లో 21,546 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా 7,540 ఆటోస్టార్టర్లు ఉన్నాయి. వాటిలో 1,210 ఆటోస్టార్టర్లను అధికారులు తొలగించారు 6, 330 ఆటోస్టార్టర్లను తొలగించాల్సి ఉంది.



ఆటో స్టార్టర్లు తొలగిస్తున్న దృశ్యం(ఫైల్)

ఆటోస్టార్టర్లకు చెక్

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో ఆటోస్టార్టర్లకు చెక్‌పడిందని అధికారులు అంటున్నారు. గతంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉంది. రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా ఉండటతో ఆసమయంలో రైతులు పంటపొలాలకు వెళ్లలేక ఆటోస్టార్టర్లను ఉపయోగించేవారు. లోవోల్టేజి, హైవోల్టేజి సమస్యలతో మోటార్లు కాలిపోయిన సందర్భాలు ఉన్నాయి.



ఆటోస్టార్టర్లతో పనిలేదు
కె. రమేష్, ఎన్పీడీసిఎల్, ఎస్ఈ

ఆటోస్టార్టర్లతో ఇక పనిలేదు.. వ్యవసాయానికి 24గంటలు విద్యుత్ అందుబాటులో ఉండటంతో రైతులే నేరుగా వెళ్లి మోటార్ ఆన్‌చేసుకోవచ్చు. ఆటోస్టార్టర్లు తొలగించకపోతే నీటి వృథాకావటమే కాదు, మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. వేరు వేరు ప్రాంతాల్లో పంట పొలాలు ఉన్నప్పటికీ రైతులు ఉదయం సాయంత్రం విడివిడిగా సాగుకు నీటిని ఉపయోగించుకోవచ్చు. గతంలో అలా లేకపోవటంతో ఇబ్బందులు పడ్డమాట వాస్తవమే. ప్రస్తుతం ఆ అవసరం లేదు



పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	గరిష్ఠం
పత్తి	4,000	5,1100
మిర్చి	5,500	8,775
మిర్చి (తాలు)	3,300	4,000
కందులు	3,300	4,040
పెసలు	1,800	4,250
మినుములు	-	-
మొక్కజొన్న	1,175	1,175
వేరుశనగ	3,900	4,700

నేడు ఖమ్మంలో అర్చక ఉద్యోగుల

రాష్ట్రస్థాయి సమావేశం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 5: ఖమ్మంలో శనివారం అర్చక ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశం ఖమ్మంలో జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర నేతలు గంగు భానుమూర్తి, రంగారెడ్డి, రమేష్‌శర్మ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య నేతలంతా తప్పక హాజరుకావాలన్నారు. హైదరాబాద్ నల్లకుంటలో జరిగే సమావేశాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేశామని, అందరూ ఖమ్మంలో జరిగే సమావేశానికి హాజరుకావాలని వారు కోరారు.

'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్'

ముత్యాల ముగ్గుల పోటీలు రేపు

పాల్వంచ, ఖమ్మంలో రెండు కేంద్రాల్లో నిర్వహణ

కొత్తగూడెం కలెక్టరేట్/ ఖమ్మం సాంస్కృతికం, జనవరి 5 : ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు.. ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం జరగనున్నాయి. ఇరుజిల్లాల్లో రెండు కేంద్రాల్లో ఈ పోటీలు జరుగుతాయి. భద్రాద్రి కొత్తగూడేనికి సంబంధించి పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో పోటీలు జరగనుండగా... అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ సహకారం అందిస్తోంది. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ హైస్కూల్ ఆవరణలో జరిగే పోటీలకు ఖమ్మంలోని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ యాజమాన్యం సహకారం అందిస్తోంది. రెండు కేంద్రాల్లోనూ ఉదయం 9నుంచి 11గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఆసక్తి ఉన్న మహిళలు పేర్లునమోదు చేసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం వారు 92469 07418, 99854 01698, ఖమ్మం జిల్లా వారు 99854 11349, 99854 10618 నెంబర్లలో సంప్రదించవచ్చు.

నిబంధనలు..

పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది. వేసిన ముగ్గులు ఎన్ని చుక్కలు ఎన్ని వరుసలు చెప్పాల్సి ఉంటుంది. సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి. తుది ఫలితంపై చర్చలకు తావులేదు.



కూలుతున్న ఆశల సౌధం..!

- 'ట్రంప్ బూచీ'తో చెదురుతున్న అమెరికా కలలు
- హెచ్1బీ వీసాపై అధ్యక్షుడి నిర్ణయంతో ఇరు జిల్లాల వాసుల్లో సర్వత్రా ఆందోళన



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం / కొత్తగూడెం)

అబ్బాయి, అమ్మాయిది త్వరలో ఇంజనీరింగ్ పూర్తవుతుంది. టోఫెల్, జీఆర్ఈ, ఐలెట్స్ ఏదో ఒకటి రాస్తారు. ఆ తర్వాత ఎంఎస్ చేసేందుకు అమెరికా వెళ్తారు. ముందు పార్ట్‌టైం, చదువు తర్వాత ఫుల్‌టైం జాబ్. హెచ్1బీ వీసా వస్తే.. అక్కడే సెటిల్‌మెంట్. డాలర్ల సంపాదన. ఫ్యామిలీ మొత్తం ఆర్థికంగా సెట్ రైట్. ఇదీ.. జిల్లాలోని మధ్యతరగతి వర్గాలు నిర్మించుకుంటున్న ఆశల సౌధం. ఇందుకోసం ఎన్నో ఇబ్బందులుపడి పిల్లలను అమెరికా పంపిస్తుంటారు. ఈ కలలన్నింటిని అమెరికా అధ్యక్షుడు చెదరగొడుతున్నారు. హెచ్ 1 వీసా నిబంధనలు కఠినతరం చేస్తూ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో.. అమెరికా వెళ్లిన వారిలో, వెళ్లబోతున్న వారిలో సర్వత్రా ఆందోళ నెలకొంది. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులనూ కలవరం వెంటాడుతోంది.

ఉమ్మడి జిల్లా నుంచి అధికం..

తెలంగాణలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే అత్యధికంగా ఎన్ఆర్ఐలు ఉన్నారు. అలాగే విదేశీ విద్య కోసం అమెరికా వెళ్తున్న వారి సంఖ్య కూడా పెద్దఎత్తున ఉంది. జిల్లా నుంచి సుమారు 40వేల మంది విదేశాల్లో ఉండగా.. ఇందులో 25వేల మంది చదువుల కోసమే వెళ్లిన వారు ఉన్నారు. ప్రతి ఏటా మూడు నుంచి ఐదు వేల మంది విద్యార్థులు ఉమ్మడి జిల్లా నుంచి అమెరికాకు వెళ్తున్నారు. పాస్‌పోర్టు కోసం 10-13 వేల మంది దరఖాస్తు చేస్తున్నారు. అమెరికాలో ఎంఎస్ చేసేందుకు కనీసం రూ. 25 లక్షల నుంచి 40 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారు.

ఎన్నో కష్టాలు..

ఇంజనీరింగ్ చదువుతున్నప్పటి నుంచే చాలా మంది అమెరికాకు వెళ్లే ప్రయత్నాల్లో ఉంటున్నారు. ఇంజనీరింగ్ పూర్తికాగానే విదేశీ విద్యకు వెళ్లేందుకు పరీక్ష రాయడం, స్పోకెన్ ఇంగ్లీష్‌కు వెళ్లడం, వీసా కోసం దండయాత్ర చేయడం వంటివి ఎన్నో చేస్తుంటారు. అమెరికా వెళ్లిన తర్వాత యూనిర్సిటీల్లో, ఇతర చోట్ల కొందరు పార్ట్‌టైం ఉద్యోగాలతో ఎంతో కొంత సంపాదించి చదువు సాగిస్తున్నారు. ఆర్థింగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు మాత్రం ఇంటి వద్ద సొమ్ములతో చదువులు నడిపిస్తున్నారు. ఇలా రెండేళ్లు ఎంఎస్ పూర్తయిన తర్వాత ప్రైవేటు కన్సల్టెంట్ ద్వారా పలు కంపెనీల్లో ఉద్యోగాల్లో చేరి సొమ్ములు సంపాదించుకుంటున్నారు. కొంతకాలం తర్వాత హెచ్ 1 వీసాలకు దరఖాస్తు చేసుకుని అక్కడే ఉద్యోగాలు నడిపిస్తున్నారు. ఇక లైఫ్‌కు ఢోకా లేదనుకున్న తర్వాత వివాహాలు చేసుకుని అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. మరికొంత మంది గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకుని అమెరికా సిటిజన్స్‌గా మారిపోతున్నారు.

కల చెదరగొడుతున్న ట్రంప్..


ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికా కలను చెదరొగుడుతున్నాయి. హెచ్ 1 వీసాల మంజూరుపై కఠిన నిబంధనలు, అమెరికా పౌరులకే ఉద్యోగాలు వంటి నినాదాలు, నిర్ణయాలతో జిల్లా నుంచి అమెరికా వెళ్లేవారు ఆందోళనకు గురవుతున్నారు. లక్షలు ఖర్చు పెట్టి వెళ్లినా.. ఉద్యోగం గ్యారంటీ లేదన్న భయం అటు విద్యార్థులు, తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఇప్పటికే అమెరికా వెళ్లిన వారిలో చాలామంది ఆస్తులు, భూములు అమ్మి అప్పులు చేసిన వారు అధికంగానే ఉన్నారు. ఇప్పుడు అక్కడ ఉద్యోగాలు రాకపోతే మళ్లీ తిరిగి వచ్చి ఏం చేయాలి..? అన్న ఆందోళన అందరిలోనూ కన్పిస్తోంది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అమెరికా కంటే జర్మనీ, ఇటలీ వంటి దేశాలు ఉన్నత చదువులకు, ఉద్యోగావకాశాలకు అనుకూలం అన్న వాదన తెరపైకి వస్తోంది. జిల్లా నుంచి వేలాదిగా అమెరికా వెళ్లిన యువత దృష్టి ఇతర దేశాలపై పడబోతోంది. జిల్లాలో వ్యవసాయ కుటుంబాలతోపాటు ఉద్యోగ, వ్యాపారవర్గాలు, సింగరేణి, కేటీపీఎస్, హెవీవాటర్ ప్రాజెక్ట్, నవభారత్ వంటి పారిశ్రామిక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు విదేశీ విద్యపై ఆసక్తి చూపుతూ ప్రతి ఏటా జిల్లా నుంచి అధికసంఖ్యలో వెళ్తున్నారు. ఈ ఏడాది కూడా వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే.. ప్రస్తుత పరిస్థితి అటు విద్యార్థుల్లో, ఇటు తల్లిదండ్రుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.



అమెరికా కంటే.. జర్మనీ, ఇటలీలో అవకాశాలు అధికం

– కె.సరితారెడ్డి, విదేశీ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్

అమెరికా కంటే తక్కువ ఖర్చుతోనే జర్మనీ, ఇటలీలో విద్య, ఉద్యోగావకాశాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలు మొదటి నుంచి యుఎస్ వెళ్లడం ఆనవాయితీగా మారింది. ఇందుకోసం అధికంగా డబ్బు ఖర్చు చేస్తున్నారు. జర్మనీ, ఇటలీస్టేట్స్‌లో తక్కువ ఖర్చుతోనే.. బ్యాచిలర్ డిగ్రీతోపాటు ఐలెట్స్, టోఫెల్‌తో పనిలేకుండా సులభంగా వీసాలు పొందవచ్చు. జర్మనీలో మెకానికల్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఉన్నాయి. జర్మనీ 30 నుంచి 40 శాతం స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు కలిగిన యూనివర్సిటీలు జర్మనీ, కెనడాల్లోనే 17 ఉన్నాయి. ఇంగ్లీష్‌మీడియంలోనే విద్యాబోధన ఉంటుంది. ఫ్లైట్ ఛార్జీలు ఇతర ఫీజులు కలుపుకొని సుమారు 8.50 లక్షల వ్యయంతోనే ఎంఎస్ పూర్తిచేసుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ కూడా పార్ట్‌టైం ఉద్యోగాలు ఉంటాయ. చదువు అనంతరం శాశ్వతంగా ఉద్యోగాలు పొందడంతోపాటు కుటుంబంతో స్థిరపడే అవకాశం కూడా ఉంది. ఇటలీలో కూడా ఇంగ్లీష్‌మీడియం బోధన ఉంటుంది. అక్కడి ప్రభుత్వం మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తుంది. ఫ్లైట్ చార్జీలు, ఫీజులు కలుపుకొని సుమారు 3.50 లక్షలతోనే ఎంఎస్ పూర్తిచేసుకోవచ్చు. జర్మనీ, ఇటలీ వెళ్లి చదువుకోవాలని భావించేవారు 8493879435, 9493878435 నెంబర్లలో సంప్రదించవచ్చు.



ఈ నిర్ణయం ఎంతో ఉపయోగం..

జయశేఖర్ తాళ్లూరి, తానా ఎలెక్టెడ్ ప్రెసిడెంట్

హెచ్-1 వీసాలపై తీసుకుంటున్న నిర్ణయాలతో ఇబ్బందేమీ లేదు. ఈ నిబంధనల వల్ల ఉన్నతమైన చదువులు చదివి, అమెరికాలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇది ఎంతో ఉపయోగం. క్వాలిటీ పీపుల్స్‌ను తీసుకునేందుకే ఈ నిబంధన తెస్తున్నారు తప్ప, వేరే ఇబ్బంది ఉండదు. గత 17 సంవత్సరాలుగా అమెరికా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ.. ఎవరికీ ఇబ్బందులు తలెత్తలేదు. మీడియా ప్రచారం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. అపోహలకు గురవుతున్నవారి కోసం తానా, మరికొన్ని ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో వెబ్‌సైట్‌ను రూపొందిస్తున్నాం.

అమెరికాకే నష్టం..

ఆచంట వెంకట మోహన్‌రావు, కొత్తగూడెం



హెచ్-1బీ వీసాలను పునరుద్ధరించకపోతే అమెరికా ప్రభుత్వానిరూ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయి. మేధా సంపత్తి కలిగిన భారతీయులను అమెరికా వదులుకోదని నా అభిప్రాయం. ఈ ప్రతిపాదన గతంలో చేసినా.. ఇప్పటి వరకూ అమలు కాలేదు.

ట్రంప్ మాటలతో ఆందోళన

పి. రవిశంకర్, ఎంసీఏ బెంగళూరు



బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న నాకు కంపెనీ హెచ్1బీ వీసా కోసం ప్రపోజ్ చేసింది. ఉన్నత చదువులు చదువుకున్న మాలాంటి వారికి అమెరికా వెళ్లాలనే కోరిక ఉంటుంది. ఇప్పుడు అది నిరాశగానే మిగిలే అవకాశంఉంది.

నిర్ణయం వెనక్కు తీసుకోవాలి..

స్రవంతి, ఎంఎస్సీ, కొత్తగూడెం



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, ఎంఎస్సీలను ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో చదువుకున్నాను. త్వరలో అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలని ఉంది. కానీ.. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో తోచడం లేదు.

టెన్షన్ వద్దు అన్నారు..

బాగం వెంకటేశ్వరరావు, పాల్వంచ



నా కుమారులు హెచ్-1బీ వీసాపై నాలుగు సంవత్సరాలుగా అమెరికాలో పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయంపై వారితో మాట్లాను. అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. తిప్పి పంపినప్పుడు చూద్దాంలే అన్నారు.

అమెరికా తీరు కరివేపాకు చందం..

ఎంసీ. నాగిరెడ్డి, ప్రిన్సిపాల్, సాహితీ కాలేజీ, ఇల్లెందు



మా పిల్లలు దశాబ్ద కాలంగా అమెరికాలో ఉంటున్నారు. ఇండియాలోని ఐటీ నిపుణులను అమెరికా తన అవసరాలకు రప్పించుకొని.. నేడు కరివేపాకు మాదిరిగా తీసేసే చర్యలు చేపట్టడం సరైందికాదు. ట్రంప్ నిర్ణయాలు అమెరికా ప్రగతికి సైతం అవరోధమే. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

సాంకేతికంగా ఎదగలేదు..

ఆర్ఎన్. శ్రీనివాస్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, ఖమ్మం



భారతదేశం మేథోసంపన్న దేశం. మన విద్యార్థులు అమెరికాలో ఎప్పటి నుంచో ఉద్యోగం చేస్తున్నారు. భారతీయుల్ని కాదన్ని అమెరికా సాంకేతికంగా, ఆర్థికంగా ఎదగలేదు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఎక్కువ కాలం నిలవదు. ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల్ని సాంకేతిక విద్యకు కూడా దూరమవుతున్నారు. రోజుకో నిబంధన వల్ల అమెరికా అంటేనే.. అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. ఒక దేశ అధ్యక్షుడు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం మంచికాదు.

అమెరికా ప్రయాణానికి సిద్ధంగా ఉన్నా..

కే. దీక్షిత్, బీటెక్ ఈఈఈ, చెన్నై



ప్రస్తుతం విదేశీ ప్రయాణానికి అన్ని సిద్ధంగా ఉన్నాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనేది నా కోరిక. హెచ్-1బీ వీసా రెన్యూవల్ చేయకూడదని, గ్రీన్‌కార్డు కొరకు నమోదు చేసుకున్న వారు ఎక్కువ భారతీయులే ఉన్నారని అమెరికా అధ్యక్షుడు అనడం హేయమైన చర్య.

యూఎస్‌లో ఎంఎస్ నా కల..

పి. లలిత్ వెంకటసాయి, బీటెక్ కంప్యూటర్ సైన్స్, కొత్తగూడెం



అగ్రరాజ్యమైన యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో మాస్టర్ ఆఫ్ సైన్స్‌లో పట్టాపొందాలనేది నా కల. హెచ్ 1వీసా రద్దు చేయాలని ట్రంప్ భావిస్తున్నట్లు వస్తున్న వార్తలతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నాను. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

రెన్యూవల్ చేయాలి..

పసుపర్తి అనంతం, కొత్తగూడెం



ఏడాదికి 85వేల మంది ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ కంపెనీలకు చెందిన వారే ఉంటున్నారు. ఈ కంపెనీల తరపున హెచ్-1బీవీసా కోసం దరఖాస్తులు నమోదు అవుతుంటాయి. కానీ.. ఇప్పుడు రద్దు వార్తల నేపథ్యంలో దాదాపు 7లక్షలమంది ఉద్యోగులపై ప్రభావం పడుతుంది.

అలాంటిదేమీ లేదు..

కాపా కృష్ణమోహన్, పాల్వంచ



నా కుమారుడు కృష్ణ చైతన్య ఎఫ్-1 వీసాపై టెక్సాస్ రాష్ట్రంలోని యూనివర్శిటిలో ఎంఎస్ చేశాడు. ఇప్పుడే అదే రాష్ట్రంలో ఐబీఎం సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. భారతీయులను వెనక్కి పంపించే సంకేతాలేమీ కనిపించట్లేదని మావాడు చెప్పాడు.

ఇబ్బందేమీ లేదు..

మొల్లేటి నగేష్, పాల్వంచ



నా కూతురు ఎఫ్-1 వీసాపై బెల్లి యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఆన్ ట్రైనింగ్ ప్రాక్టికల్స్‌లో ఉంది. ప్రస్తుతం అయితే.. అటువంటి ఇబ్బందేమీ అక్కడ లేదని తను ఫోన్ ద్వారా నాకు తెలిపింది. ట్రైనింగ్ పూర్తై.. జాబ్ వచ్చినా, రాకపోయినా ఇండియాకు వస్తుంది.

అమెరికా నిర్ణయం సరైంది కాదు..

బోయపాటి వెంకటేశ్వరరావు, టీచర్, మధిర



హెచ్1బీ వీసాల జారీపై అమెరికా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులపై భారం పడనుంది. అమెరికాలో ఇటీవల ఎంఎస్ పూర్తిచేసిన నా కుమారుడు.. హెచ్1 కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నాడు. ఈ నిర్ణయంతో స్వదేశానికి వచ్చే పరిస్థితులు కన్పిస్తున్నాయి.

ట్రంప్ నిర్ణయంతో దిగ్భ్రాంతి చెందాం..

అడ్లూరి రమేష్‌బాబు, పేరెంట్, ఖమ్మం



ట్రంప్ నిర్ణయాల వల్ల కుటుంబమంతా దిగ్భ్రాంతికి గురయ్యాం. మాది మధ్య తరగతి కుటుంబం. మా అబ్బాయి నితీష్ భరద్వాజ్ ఎంఎస్ చదువుకుంటానని అమెరికా వెళ్లాడు. హెచ్1 వీసా కోసం అప్పు చేసి మరీ పంపించాం. అది ప్రాసెస్‌లో ఉంది. ఇలాంటి సమయంలో ట్రంప్ నిర్ణయం ఎంతో ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి.

ఆందోళన అవసరం లేదు..

బత్తినేని రాకేష్ వర్ధినియా, ఐటీ పారిశ్రామిక వేత్త



హెచ్1బీ వీసాలపై వస్తున్న ప్రచారంపై ఆందోళన అవసరం లేదు. అమెరికా పార్లమెంటులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు ఎగువ సభలో ఆమోదం పొందే అవకాశాలు చాలా తక్కువ. కాబట్టి, హెచ్1బీ వీసాలపై జరుగుతున్న ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. నైపుణ్యంగల విద్యార్థుల భవిష్యత్‌కు ఢోకా లేదు.

ఆందోళన చెందుతున్నాం

కళ్యం కోటిరెడ్డి, సింగరేణి కాలరీస్ ఉద్యోగి, ఇల్లెందు



గ్రీన్‌కార్డ్ ప్రాసెస్‌లో ఉన్నవారిని సైతం వెళ్ళిపోవాలని అమెరికాలో నోటీసులు జారీచేస్తున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మా కూతురు, అల్లుడు న్యూజెర్సీలో 11 ఏళ్లుగా ఉంటున్నారు. ఎన్నో అప్పులు చేసి అమెరికా వెళ్లినవారిని ఇలా పంపించేయాలని నిర్ణయించడం సరికాదు.

భారతీయుల భవిష్యత్ అగమ్యగోచరం

అన్నెం కావ్య, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యూఎస్ఏ



హెచ్-1బీ వీసాపై అమెరికాలో నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రతిపాదన వల్ల ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న లక్ష మంది భారతీయుల భవిష్యత్ అగమ్యగోచరం మారనుంది. ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి.

ఈ ఆలోచన సరి కాదు..

దారా కిరణ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యూఎస్ఏ



భారతీయ ఉద్యోగ నిపుణులను లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్-1బీ వీసా పొడిగించకూడదంటూ చేసిన ఆలోచన సరైంది కాదు. దీనివల్ల ఇప్పటికే.. అమెరికాలో వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న భారతీయులు అభద్రతాభావానికి గురవుతున్నారు.

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడో' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర ద్వీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) దోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్సు పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోన్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) భాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

అడ్మిషన్స్

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌కు వినతి

బోనకల్, జనవరి 5: వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని ఆ సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఉద్దండు, సుధాకర్ శుక్రవారం తహసీల్దార్ జి.సుదర్శన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కామరెడ్డి జిల్లాలో వీఆర్ఏను ఇసుక మాఫియా తమ వాహనాలతో ఢీకొట్టి ప్రాణంతీయడాన్ని నిరసిస్తూ వారు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.



పేదరికాన్ని అపహాస్యం చేసేలా 'డబుల్' ఇళ్లు

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క

మధిర టౌన్, జనవరి 5: పేదరికాన్ని అపహాస్యం చేసేలా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మధిర నగరపంచాయతీతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకుచెందిన 105మంది లబ్ధిదారులకు రూ.67,29,612 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నాసిరకంగా, నివాసయోగ్యం కాని విధంగా ఉన్నాయన్నారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో తాను పర్యటిస్తున్నప్పుడు ప్రజలనుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో సరైన రోడ్డుసౌకర్యం లేని ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, ఇవికూడా లోతట్టులో ఉండటంతో వర్షం వచ్చినప్పుడు నీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదముందన్నారు. ఇదే విషయమై ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లపేరుతో కాంగ్రెస్‌పార్టీ హయాంలో నేరుగా లబ్ధిదారులకే నగదు అందజేసిందని, లబ్ధిదారులు మరికొంత నగదును సమకూర్చుకొని వారే సొంతంగా పటిష్టంగా ఇళ్లు నిర్మించుకొనేవారని తెలిపారు. చెక్కులపంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, జడ్పీటీసీ సభ్యుడు ప్రియాంక, తహసీల్దార్ మంగీలాల్, వివిధగ్రామాల సర్పంచులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

రెండురాష్ట్రాలస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు

మధిర రూరల్, జనవరి 5: మధిర మండలం దెందుకూరు గ్రామంలో నూతన సంవత్సర, సంక్రాంతిని పురస్కరించుకొని ఎనిమిదో తేదీ నుంచి 17వతేదీ వరకు తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఎంట్రీఫీజు రూ.400 అని, ఎంట్రీలను ఏడోతేదీలోగా పంపించాలని కోరారు. ప్రథమ బహుమతిగా రూ.12016, ద్వితీయ బహుమతిగా రూ.10016, తృతీయ బహుమతిగా రూ.5116 అందజేయబడతాయన్నారు. ఇతర వివరాలకు 7093993695, 9542949575అనే సెల్‌నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

అల్పాహారంకోసం రూ.15వేల సాయం



రూ.15వేలు అందిస్తున్న అమీర్

ఎర్రుపాలెం, జనవరి 5: మండలపరిధిలోని మీనవోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు చెందిన షేక్.అమీర్ రూ.15వేలు అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కౌసర్‌జహాన్, ఉపాధ్యాయులు పిలిప్, సర్పంచ్ సాదాకూన్, ఎంపీటీసీ సభ్యురాలు రామిశెట్టి సుజాత, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామజ్యోతితోనే సమాగ్రాభివృద్ధి

చింతకాని, డిసెంబర్ 5: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామజ్యోతి కార్యక్రమంతోనే గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని స్థానిక ఈవో ఆర్డీ రామయ్య తెలిపారు. మండలపరిధిలోని నాగిలిగొండ గ్రామంలో శుక్రవారం గ్రామజ్యోతి కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఎం ధర్నా



నిరసన వ్యక్తం చేస్తున్న 18వ వార్డు ప్రజలు

మధిర రూరల్, జనవరి 5: మధిర నగర పంచాయతీలోని 18వ వార్డుల్లో మూడునెలల నుంచి తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆవార్డు ప్రజలు శుక్రవారం మధిర నగరపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఖాళీబిందెలతో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కార్యక్రమానుద్దేశించి సీపీఎం జిల్లాకమిటీ సభ్యుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ 18వ వార్డుల్లో ప్రజలు మంచినీరులేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. రెండునెలల నుంచి సమస్యతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నగర పంచాయతీ వారు 18వ వార్డు పట్ల వివక్షత చూపిస్తున్నారన్నారు. ఈవార్డులో మంచినీటి సమస్యతోపాటు వీధిలైట్లు, డ్రెయినేజీ సమస్య కూడా ఉందని పేర్కొన్నారు. అనంతరం సమస్యతో కూడిన వినతిపత్రాన్ని నగరపంచాయతీ కమిషనర్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు శీలం నర్సింహారావు, ఆవుల శ్రీను, మధు, షేక్.మస్తాన్ పాల్గొన్నారు.

దాడికేసులో వ్యక్తికి ఏడాది జైలు

మధిర టౌన్, జనవరి 5: ఓ వ్యక్తిపై దాడిచేసిన కేసులో మధిర మండలం మహదేవపురం గ్రామానికి చెందిన పస్తం గణేష్ అనే వ్యక్తికి మధిర మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ బి.రాజేష్ ఏడాది జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. వివరాలు. గణేష్ మహదేవపురం గ్రామానికి చెందిన వదిన వరసయ్యే కనకరమణను కొట్టాడు. ఇదేవిషయంపై పెద్దలసమక్షంలో పంచాయతీ జరగగా కులపెద్ద నరుకుటి రామచంద్రం గణేష్‌ను మందలించాడు. దీంతో గణేష్ రామచంద్రం తలపై వెనుకనుంచి కర్రతో కొట్టి గాయపరిచాడు. దాడివిషయంపై ఫిర్యాదు ఇవ్వగా అప్పటి టౌన్ ఎస్ఐ మొగిలి దర్యాప్తుచేసి కేసునమోదుచేశారు. ఈమేరకు నేరం రుజువు కావడంతో శుక్రవారం మధిర మెజిస్ట్రేట్ రాజేష్ నిందితుడికి శిక్షఖరారు చేశారు. పీపీగా నాగలక్ష్మి కేసు వాదించారు.

రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీచేసిన జేసీ

ముదిగొండ, జనవరి 5: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల పరిశీలన ఎంతవరకు పూర్తయిందని తహసీల్దార్ రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల పరిశీలన త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలవారీగా వీఆర్‌వోలను పూర్తి వివరాలను అడిగారు. కొన్ని సమాధానాలు అసంపూర్తిగా ఉండటంతో ఒక్కింత అసహనానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో డీటీ కరుణాకర్‌రెడ్డి, వీఆర్‌వోలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జేసీ

స్త్రీలు సమాన హక్కులు పొందవచ్చు: న్యాయమూర్తి రాజేష్



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ రాజేష్

మధిర, జనవరి 5: న్యాయస్థానం ద్వారా స్త్రీలు సమాన హక్కులు పొందవచ్చునని మధిర న్యాయమూర్తి బి.రాజేష్ సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఇల్లూరులో న్యాయచైతన్య సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ఆస్తిలో స్త్రీలకు సమాన హక్కులు ఉన్నాయని, అన్యాయం జరిగితే న్యాయచట్టాల ద్వారా న్యాయం పొందవచ్చునని తెలిపారు. గ్రామాల్లో సారా కాయటం మానివేయాలని సూచించారు. ప్రజలు న్యాయచట్టాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఈసందర్భంగా పలువురు న్యాయవాదులు న్యాయచట్టాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు కోట జ్ఞానేష్, అవ్వా విజయలక్ష్మి, పి.కృష్ణారావు, రమణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ మరిచారా...?

ముదిగొండ: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎక్కడ చూసినా పారిశుధ్య లోపం కనిపిస్తోంది. చెత్తాచెదారం, టీకప్పులు, భోజనం ప్లేట్లు దర్శనమిస్తున్నాయి. భారీగా దుర్గంధం వెదజల్లినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఈ విషయమై తహసీల్దార్ రమాదేవిని వివరణ కోరగా తమకు తీరిక లేదు, రీసర్వేలో బిజీగా ఉన్నామని తెలిపారు. అలాగే డీటీని వివరణ కోరగా అన్నింటికీ ఎలా బాధ్యత వహించాలని చెప్పటం శోచనీయం.



పేరుకుపోయిన చెత్తాచెదారం

సినిమాలు

మధిర

● శాంతి	ఎంసీఏ
● శ్రీలక్ష్మి శ్రీనివాస	2 కంట్రీస్
● వాసవి	....

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మానెటరింగ్ బృందం

మధిర రూరల్, జనవరి 5: మండలంలోని నిధానపురం, మాటూరు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ హైస్కూళ్లను, వంగవీడు యూపీఎస్, సిరిపురం పీఎస్ పాఠశాలలను శుక్రవారం విద్యాశాఖ రాష్ట్ర మానిటరింగ్ బృందం సందర్శించింది. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు ఉన్నాయా... లేవా? అని పరిశీలించే కార్యక్రమంలో భాగంగా ఈ మానిటరింగ్ బృందం పాఠశాలలను విజిట్ చేసింది. విద్యార్థులు ఎలా రాస్తున్నారు, ఎలా చదువుతున్నారని తెలుసుకున్నారు. విజిట్ చేసినవారిలో అధికారులు వెంకటప్పయ్య, ఎన్.అప్పారావు ఉన్నారు. పాఠశాలల్లోని ఎస్ఏ1, ఎస్ఏ2 పరీక్ష పేపర్లను పరిశీలించారు. స్కూళ్లను పరిశీలించిన అనంతరం టీంసభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎర్రుపాలెంలో: మండలపరిధిలోని రాజుపాలెం, రామచంద్రాపురం, వెంకటాపురం, సత్యనారాయణపురం, ఎర్రుపాలెం కస్తూర్బా పాఠశాలలను శుక్రవారం రాష్ట్ర మానెటరింగ్ బృందం సభ్యుడు వై.వెంకటరెడ్డి పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో రికార్డులు పరిశీలించి అలాగే పాఠశాల అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల్లో సమన్వయలోపం గమనించి పాఠశాల ఎస్‌వో సరితను సున్నితంగా మందలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు వీరస్వామి, కె.శ్రీను, ఎంఈవో ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రామచంద్రాపురం, ఎర్రుపాలెం కస్తూర్బా పాఠశాలల్లో ఏర్పాటుచేసిన మినరల్‌వాటర్‌ప్లాంట్లను రాష్ట్ర పరిశీలకులు ప్రారంభించారు.





మాటూరు హైస్కూల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న సభ్యులు ఎర్రుపాలెం పాఠశాలలో

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

కొణిజర్ల, జనవరి 5: పశువుల్లో గాలికుంటు వ్యాధి రాకుండ టీకాలను తప్పని సరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ కె శ్రీరమణి తెలి పారు. మండలంలోని లాలాపురం, తీగలబంజర, మంగాపురం, మేకల కుంట గ్రామాల్లో శుక్రవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12 వరకు టీకాలు వేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో గోపాలమిత్రలు పాల్గొన్నారు.



టీకా వేస్తున్న పశువైద్యాధికారి

ఆయకట్టుకు నీటి సరఫరా కొనసాగింపు

- వైరా రిజర్వాయర్‌నుంచి మరో ఐదురోజులు సరఫరా
- పదినుంచి వారాబంధీ అమలు
- డీఈఈ శ్రీనివాస్‌





వైరా రిజర్వాయర్

వైరా, జనవరి 5: వైరా రిజ ర్వాయర్ కుడి, ఎడమ కాల్వల్లో ఈనెల పదోతేదీ వరకు నీటి సరఫరా కొనసాగిస్తామని నీటిపారుదలశాఖ వైరా డీఈఈ పి.శ్రీనివాస్ ప్రకటిం చారు. ముందు ప్రకటించిన విధంగా ఈనెల ఐదోతేదీనే నీటి సరఫరా నిలిపివేసి వారబందీ అమలుచే యాల్సి ఉంది. అయితే కుడి, ఎడమ కాల్వల కింద ఇంకా వరినాట్లు పూర్తి కాలేదు. ఇదే విషయంపై 'ఆంధ్రజ్యోతి' ఒక కథనాన్ని ప్రచు రించింది. వైరా ఎంపీపీ బొంతు సమత, రైతు సంఘాల నాయకులు డీఈఈ, ఏఈఈలను కలిసి నీటి సరఫరా పొడిగించాలని కోరారు. తెలుగు రైతు సంఘం నాయకులు కూడా నీటి సరఫరా మరో వారంరోజులు కొనసాగించాలని కోరారు. అధికారులు కూడా నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేసి వరి నాట్లు పూర్తికానందున ఈనెల పదివరకు నీటి సరఫరా పొడిగిస్తున్నామని ప్రకటించారు. రిజ ర్వాయర్లో నీటిమట్టం గణనీయంగా 12అడుగు లకు తగ్గిపోయిందని రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. త్వరగా నాట్లు పూర్తిచేసుకొని సహక రించాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పదిన నీరు బంద్ చేస్తామని తిరిగి 17వతేదీన విడుదల చేస్తామన్నారు. ఆరురోజులు బంద్ ఎనిమిదిరోజులు నీరు విడుదల చేస్తామని తెలిపారు.

వారబందీ షెడ్యూలు ఇదే..

10-1-2018నుంచి 16 వరకు బంద్
17 నుంచి 24 వరకు విడుదల
25 నుంచి 30 వరకు బంద్
31 నుంచి ఫిబ్రవరి ఏడు వరకు విడుదల
8 నుంచి 13 వరకు బంద్
14 నుంచి 21 వరకు విడుదల
22నుంచి 27 వరకు బంద్
28నుంచి మార్చి ఏడు వరకు విడుదల
8నుంచి 13 వరకు బంద్
14నుంచి21వరకు విడుదల
22నుంచి 27వరకు బంద్
28నుంచి ఏప్రిల్ నాలుగువరకు విడుదల

'వీఆర్‌ఏ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి'

ఏన్కూరు, జనవరి 5: కామారెడ్డి జిల్లాలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొనేందుకు వెళ్లిన వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యచే సిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండల గ్రామసేవకుల సంఘం ఆధ్వర్యంలో డీటీ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. వీఆర్‌ఏను చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చనిపో యిన వీఆర్‌ఏ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు రాములు, మోహినుద్దీన్, బాషా, జానీ, కోటే శ్వరరావు, నర్సింహారావు, సత్యనారాయణ, మదార్‌బీ, జానిమియా, సత్యావతి, నాగూల్ మీరా, రామారావు, భూషయ్య పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

వైరా, జనవరి 5: వైరా పట్టణస్థాయిలో దొనెపూడి ట్రస్టు, ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శని వారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకుల్లో ఒకరైన దొనెపూడి సురేందర్ తెలిపారు. వైరా పోలీస్‌స్టేషన్ సమీపంలోని కామిశెట్టి కళ్యాణ మండపం వద్ద సిమెంట్ రోడ్డుపై సాయంత్రం మూడుగంటలకు ఈ ముగ్గుల పోటీలు జరుగుతాయని పేర్కొన్నా రు. ఎంపీడీవో బి.మల్లీశ్వరి ముఖ్యఅతిథి గా పాల్గొంటారని తెలిపారు. వైరా పట్టణ, బ్రా హ్మణపల్లిలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లారీలను అడ్డుకున్న రైల్వే సిబ్బంది

కారేపల్లి జనవరి 5: మండల కేంద్రం లోని కారేపల్లి నుంచి ఇల్లెందు వెళ్ళు ప్రధాన రహదారిపై వున్న రైల్వేగేటు వద్ద అధిక లోడుతో వస్తున్న పత్తి లారీలను రైల్వే సిబ్బంది అడ్డుకున్నారు. శుక్రవారం కారేపల్లి నుంచి ఇల్లెందు మార్కెట్‌కు భారీ లోడుతో వస్తున్న లారీలు గేటు కంటె ఎత్తుగా వుండ టంతో నిలిపి వేశారు. లారీలు గేటులో నుంచి వెళ్లేతే పై గేటు తగులుతుందనే అనుమా నంతో లారీలను అడ్డుకున్నట్లు సిబ్బంది తెలి పారు. ఇదే విషయాని తమ పై అధికారులకు తెలియచేసినట్లు తెలిపారు.

ఏన్కూరు మార్కెట్‌ను సందర్శించిన ఈఈ

ఏన్కూరు, జనవరి 5: ఏన్కూరు వ్యవ సాయ మార్కెట్‌యార్డును శుక్రవారం మార్కెటింగ్‌శాఖ ఈఈ లక్ష్మణ్‌గౌడ్ సంద ర్శించారు. మార్కెట్‌యార్డులో ఓపెన్ ప్లాట్ ఫారాలపైన కవర్‌షెడ్ల నిర్మాణానికి రూ.90లక్షలు మంజూరయ్యాయి. వీటి నిర్మాణానికిగానూ మార్కెటింగ్ ఈఈ మార్కింగ్ ఇచ్చారు. త్వరలోనే మొదలు పెట్టి యుద్ధప్రాతిపదికన చేయాలని సూచించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈ కవర్‌షెడ్ల నిర్మాణాలను చేప ట్టిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలి పారు. కార్యక్రమంలో ఏఈ సుబ్బారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సక్రునాయక్, కార్య దర్శి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు రాజేంద్ర ప్రసాద్, నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్‌లో రాందాస్‌నాయక్ చేరిక

వైరా, జనవరి 5: టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్‌చార్ మాలోతు రాందాస్‌నాయక్ శనివారం కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం రాందాస్ నాయక్ ఢిల్లీ వెళ్లారు. అయితే ముహూర్తబలం బాగాలేదనే కారణంతో ఒకరోజు కాంగ్రెస్‌లో చేరి కను వాయిదా వేసుకున్నట్లు సమాచారం. శనివారం రేణుకాచౌదరి, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ సమక్షంలో పోట్లతోపాటు రాందాస్‌నాయక్ కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఢిల్లీలో ఇప్ప టికే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ కుంతియాసహా పలువురు నాయకులను కలిశారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి
- తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఎన్డీ ఆందోళన



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కారేపల్లి, జనవరి 5: ప్రకృతి వైపరీత్యాలు, గులాబి రంగు పురుగు వలన పంటలు నష్టపోయిన రైతాం గానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరి హారం చెల్లించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల ఎన్డీ కమిటీ ఆధ్వ ర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వ హించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం గుమ్మడి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో ఎంతో నష్ట పోతున్నారని, నష్టపో యిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందచేశారు.ఈకార్యక్రమంలో గర్రం అచ్చయ్య, అవుల వెంకటేశ్వర్లు, నిమ్మ రాజు, ఎం. శివలింగం, అర్జున్‌రావు, టి. వెంకటేశ్వరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, జనవరి 5: ప్రకృతి వైపరీత్యాలు, గులాబీరంగు పురుగు వలన పంటలు నష్టపో యిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎన్డీ, ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళ నిర్వహించి తహసీల్దార్ శైలజకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ వైరా-కల్లూరు డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి లాల్‌మియా, నాయకులు వడ్డేసత్యం, తడికమళ్ళ వెంకన్న, సోమలు, వెంకటేశ్వర్లు, కిషన్ పాల్గొన్నారు.

టన్ను సుబాబుల్‌కు కు రూ.5500 ఇవ్వాలి: సీపీఎం

వైరా, జనవరి 5: జిల్లాలో సాగుచేస్తున్న సుబాబుల్ రైతులకు టన్నుకు మద్దతు ధర రూ.5500 ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం బోడేపూడి భవన్‌లో బొంతు రాంబాబు అధ్యక్షతన సీపీఎం వైరా నియోజకవర్గ సమావేశం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రూ.మూడువేలకే కొనటం వలన అన్న దాతలకు తీవ్ర నష్టం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ప్రభుత్వ బాధ్యతారాహిత్యం వల్ల రైతాంగం దివాళా తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సుబాబుల్ పంటను ప్రభుత్వం మార్కెట్ ద్వారా గిట్టుబాటు ధరతో కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సుబాబుల్ పంటకు మద్దతు ధర కోసం ఆందోళన, పోరాటాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంల్లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు వేద గిరి శ్రీనివాసరావు, మేరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, నాగేశ్వరరావు, మండ ల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వర రావు, కె.నరేంద్ర, దొంతెబో యిన నాగేశ్వరరావు, బోడే పూడి వీరభద్రం, ఏర్పుల రాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా

వానర చేష్టలకు కూలిన రేకుల షెడ్డు

వైరా, జనవరి 5: మండలంలోని గొల్లపూడి గ్రామంలో కోతులసైన్యం దాడిలో ఒక ఇంటి ముందు నిర్మించిన రేకుల షెడ్డు కుప్పకూలింది. శుక్రవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. కోతులగుంపు దాడి చేసిన సమయంలో రేకుల షెడ్డు కింద ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గాలిబ్ పుల్లయ్యకు చెందిన ఇంటిపై కోతుల గుంపు దాడిచేసింది. కొంతకాలంగా గొల్ల పూడిలో అలజడి సృష్టిస్తున్న కోతులుగుంపు ఒక్కసారిగా పుల్లయ్య ఇంటిరేకుల షెడ్డుపైకి ఎక్కి ఎగరటంతో ఆధాటికి తట్టుకోలేక కుప్పకూలింది. కోతుల బెడదతో ఇప్పటికే ఆగ్రామంలో సాగుచే సిన పంటలను రైతులు నష్టపోతున్నారు. తలుపులు తెరవాలంటేనే హడలిపోతున్నారు. కోతులను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షిప్తం

'ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు'

కారేపల్లి , జనవరి 5: టీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రజాప్రతినిధులు, కొందరు టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే మదన్‌లాల్ పై అసత్యప్రచారం చేయడం సరికాదని టీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యే వర్గానికి చెందిన నాయకులు ఆరోపించారు.శుక్రవారం భద్యాతండాలోని బస్టాండ్ సెంటర్లో కార్యక ర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు వీరేందర్, మండల అధ్య క్షుడు రావూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పార్టీని వీడిన నాయకులు మరోమారు ఎమ్మె ల్యేపై తప్పుడు ప్రకటనలు చేస్తే కార్యకర్తలు సహించమన్నారు. ఈకార్యక్రమంలో పాలిక సారయ్య, ప్రభాకర్, సురేష్, కరుణసింగ్, జగన్, గురవయ్య, బన్సీ పాల్గొన్నారు.

ఇద్దరి బైండోవర్ కేసులు

కారేపల్లి జనవరి 5: మండల పరిధిలోని గాంధీనగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై శుక్రవారం బైండవర్ కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన జగతి అబ్రహాం, ఊకె.పాపమ్మలను తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ఎదుట ఎక్సైజ్ ఎస్ఐ బాబు హాజరుపర్చారు. ఈసందర్భంగా బాబు మాట్లాడుతూ మండ లంలో ఎవరైనా నాటు సారా తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటమన్నారు.

పాడి రైతులకు పాలక్యాన్ల పంపిణీ



క్యాన్లు అందజేస్తున్న దృశ్యం

వైరా, జనవరి 5: హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి ఆధ్వర్యంలో శుక్రవారం వైరా మండలం దాచాపురం గ్రామంలోని 60మంది రైతులకు స్టీలు క్యాన్లను పంపిణీ చేశారు. హెరిటేజ్ సంస్థ మేనేజర్ యడ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులను తమ సంస్థ అన్నివిధాలా ప్రోత్సహి స్తుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.నర్సింహారావు, ఎం.సురేష్, ఏజెంట్స్ వైవీ. కృష్ణారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన రాష్ట్రబృందం

ఏన్కూరు, జనవరి 5: ఏన్కూరులోని కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం రాష్ట్ర బృందం సందర్శించింది. ఈ సంద ర్భంగా రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. పాఠశాలలో సీసీఈ విధానం అమలవుతున్న తీరును, విద్యార్థుల పుస్తకాల బరువును పరి శీలించారు. రాయటం, చదవటం, అర్థమెటిక్ విధానాల అమలుతీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటమే ప్రభుత్వ లక్ష్యమని బృందం సభ్యులు తెలి పారు. కార్యక్రమంలో బృందం సభ్యులు ఎన్. రాజేశ్వరరావు, చావా శ్రీనివాసరావు, ప్రిన్సి పాల్ వింధ్యా పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 'లంచ్‌బాక్స్'

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో అందజేతకు యోచన
- ఖమ్మంలో పరిశీలన.. తొలిరోజు 50భోజనాల విక్రయం
- నేడు ధర నిర్ణయం


తొలిరోజు ప్రయత్నంగా 'లంచ్‌బాక్స్' రూపంలో అందించిన భోజనం, కూరలు, పెరుగు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 5 : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలోని మహిళ స్వయం సహాయక సంఘాలు వినూత్నంగా ముందుకెళుతున్నాయి. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని రీతిలో నూతన విధానాలను ప్రవేశ పెడుతూ.. వెంటనే వాటిని అమల్లోకి తెస్తూ... స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఓ వైపు నిత్యావసరాలు, కూరగాయలు, పప్పుల ధరలు పెరిగి అల్పాహారం, భోజనం ధరలు విపరీతంగా పెరిగాయి. వంద నోటు జేబు నుంచి తీయనిదే హోటళ్లలో భోజనం చేసే పరిస్థితి లేదు. ఈ క్రమంలోనే అల్పాహారం ధరకే భోజనం అందిస్తే బాగుంటుందని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు 'లంచ్‌బాక్స్' అందజేస్తే ఎలా ఉంటుందని ఖమ్మం డీఆర్‌డీవో మురళీధర్‌రావు మూడు రోజుల క్రితం ఓ సూచన చేశారు. ఆ సూచనను ఖమ్మం నగరంలోని పెద్దతండాకు చెందిన ఇందిర మహిళా స్వయం సహాయక సంఘం వెంటనే అమలులోకి తెచ్చింది.

ప్రయోగం సక్సెస్..

లంచ్‌బాక్స్ విధానం అమలు పరిశీలన, ఖర్చుల అంచనా, గిట్టుబాటు అవుతుందా..? లేదా..? అనే అంశాలపై శుక్రవారం ఇందిర మహిళా సంఘం సభ్యులు ఓ ప్రయోగం నిర్వహించారు. మధ్నాహ్న భోజనం మోతాదులో నెంబర్ వన్ రకం సన్నబియ్యంతో వండిన అన్నం, పప్పు, వంకాయ కూర, టమాట చట్నీ, పెరుగుతో శుక్రవారం 'లంచ్ బాక్స్' ట్రయల్ నిర్వహించారు. అన్నం, కూరలను వేరువేరుగా పార్శిల్ చేసి తీసుకొచ్చి.. డీఆర్‌డీఏ, బ్యాంకు ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చిన వారికి సుమారు 50భోజనాలు విక్రయించారు. ఇంటి భోజనంలా ఉండటంతో మధ్యాహ్నం 2గంటలకు తీసుకొచ్చినా.. ఒక్క లంబ్‌బాక్స్ కూడా మిగలలేదు.

ధరపై నేడు నిర్ణయం

లంచ్ బాక్స్ ధరను రూ.30నుంచి రూ.40వరకు ఉంచాలని డీఆర్‌డీఏ అధికారులు నిర్ణయించారు. తొలిరోజు ట్రయల్ తర్వాత తయారీకి అవుతున్న ఖర్చును అధికారులు అంచనా వేశారు. శనివారం మరోసారి మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై ధర నిర్ణయించాలని కార్యాచరణ సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఫోన్ చేస్తే ఏ కార్యాలమైనా.. ఎక్కడికైనా లంచ్‌బాక్స్‌లను పంపించేలా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు.

యాసంగి ఆశాజనకంగా

ఖమ్మం వ్యవసాయం, జనవరి 5 : జిల్లాలో యాసంగి సాగు ఆశాజనకంగా ఉంది. గతేడాది కంటే ఈ ఏడాది రబీ సాగు గణనీయంగా పెరుగుతోందని వ్యవసాయశాఖ లెక్కలు చెబుతుండగా... సాగునీరు కూడా పుష్కలంగా అందుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది రబీ కంటే ఈ ఏడు సుమారు 8వేల హెక్టార్లలో సాగు పెరిగే అవకాశం కనిపిస్తోంది. జిల్లాలో సాగు విస్తీర్ణం 43,994 హెక్టార్లు ఉండగా... ఇప్పటికే 17,838హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. మరో 40వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రధానంగా గతేడాది కంటే ఈ ఏడాది రబీ సాగు పెరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. పాలేరు జలాశయం నుంచి డిసెంబరు 10వ తేదీ సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయడం, మిషన్ కాకతీయతో చెరువుల్లో నీరు పుష్కలంగా చేరడం, భక్తరామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి.. రబీకి నీరిస్తామన్న ప్రకటనలతో ఈ ఏడు యాసంగి సాగు గణనీయంగా పెరుగుతోందని స్పష్టమవుతోంది. గత ఏడు రబీలో 37,425హెక్టార్లలో సాగవగా ఈ ఏడు 44వేల హెక్టార్లలో యాసంగి సాగు జరుగుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. రబీ సాగు కోసం విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామని వ్యవసాయశాఖాధికారులు పేర్కొంటున్నారు. ఈ నెల ఆఖరు, ఫిబ్రవరి మొదటి వారంలోపు రబీ సాగు పూర్తిస్థాయిలో జరుగుతుందని తెలుపుతున్నారు.

జిల్లాలో ఇప్పటివరకు రబీ సాగు వివరాలు

6,592 హెక్టార్లలో వరి, 7,170 హెక్టార్లలో మొక్కజొన్న, 419 హెక్టార్లలో పెసర, 224 హెక్టార్లలో మినుము, 1484 హెక్టార్లలో వేరుశనగ, 10.20 హెక్టార్లలో చెరుకు, 12 హెక్టార్లలో కంది సాగయ్యింది. ఫిబ్రవరి మొదటి వారానికి మరో 34వేల హెక్టార్లలో వరి సాగులోకి రానున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

పాలేరు కాలువలో మళ్లీ మొసళ్ల కలకలం?

నేలకొండపల్లి, జనవరి 5: పాలేరు కాలువలో మళ్లీ మొసళ్ల కలకలం. శుక్రవారం నేలకొండపల్లి కొత్తూరు వద్ద కొందరు మహిళలు దుస్తులు ఉతికేందుకు కాలువలో దిగారు. ఈ క్రమంలో తమకు మొసలి పిల్లలు కనిపిచాయని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు.. విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలపగా.. వారు అక్కడకు చేరుకుని కాలువలో పరిశీలించారు. కానీ అక్కడ ఎలాంటి ముసళ్లు, పిల్లలు కనిపించకపోవడంతో వారు వెనుదిరిగారు.

అనారోగ్య కారణంతో విద్యార్థి ఆత్మహత్య

తిరుమలాయపాలెం, జనవరి 5: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మండల పరిధిలోని సుబ్లేడుకు చెందిన దాసరోజు అశోక్ (19) ఫ్యాన్‌కు ఉరిపెట్టుకొని శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుబ్లేడుకు చెందిన అశోక్ తండ్రి వెంకన్న వ్యవసాయ కూలీ. అశోక్ అనారోగ్యంతో బాధపడుతుండగా.. తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించారు. కానీ నయం కాలేదు. అసలే పేద కుటుంబం కావడం, ఆరోగ్యం కుదుటపడక పోవడంతో మనస్తాపానికి గురైన అశోక్ ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే తల్లిదండ్రులకు భారం కాకూడన్న భావనతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని బంధువులు భావిస్తున్నారు.

పక్షుల తోరణం

వరుసగా బారులు తీరిన ఈ పక్షులను చూడండి.. గడపకు కట్టే మామిడాకుల తోరణంలా లేదు.. శుక్రవారం నగరంలోని దానవాయి గూడెం డంపింగ్ యార్డులో కనిపించిందీ విహంగ సౌందర్యం.. డంపింగ్ యార్డులో చెత్తను తగల బెట్టటం వల్ల స్దానిక ప్రజలు పొగతో రణం చేస్తుండగా ఈ పక్షులు మాత్రం ఇలా పక్షుల తోరణం కట్టాయి.. గుంపుగా ఎగురుతూ కనువిందు చేశాయి..

చిత్రాలు: ఆంధ్రజ్యోతి, ఫొటోగ్రాఫర్, ఖమ్మం



పనులు చేయకుంటే ఎలా సార్..?

- పెండింగ్ పనులు, ధ్రువపత్రాల మంజూరుపై కమిషనర్‌ను కలిసిన ఖమ్మం కార్పొరేటర్లు
- బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా..? అంటూ కమిషనర్ వ్యాఖ్యలు
- కంగుతిన్న కార్పొరేటర్లు


కమిషనర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 5 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, మంజూరు కాని ధ్రువపత్రాల విషయంపై కమిషనర్‌ను కలిసేందుకు వెళ్లిన డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, పలువురు కార్పొరేటర్లకు ఊహించని పరిణామం ఎదురైంది. కార్పొరేటర్ల డిమాండ్‌కు కమిషనర్ సందీప్ కుమార్ ఝా ఇచ్చిన సమాధానం ఖిన్నులను చేసింది. శుక్రవారం సాయంత్రం కమిషనర్‌ను కలిసేందుకు వెళ్లిన కార్పొరేటర్లు, కమిషనర్‌కు మధ్య చిన్నపాటి సంవాదమే జరిగినట్టు సమాచారం.

కార్పొరేటర్లు: సార్... కార్పొరేషన్ పరిధిలో పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏ ధ్రువపత్రాలు ఇవ్వడం లేదు. ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు. ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కారం చూపండి.

కమిషనర్ : మీరేదైనా చెప్పాలనుకుంటే కాగితం మీద రాసి ఇవ్వండి.

కార్పొరేటర్లు : కాగితం మీద రాసి ఇచ్చినా పట్టించుకోవడం లేదు. పనులన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

కమిషనర్: ఏంటీ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా? మీరు ఇలా బెదిరించి మాట్లాడితే... నేను బదిలీ చేయించుకుంటా... రేపు వెళ్లి మంత్రిని కలిసి విషయం చెబుతా...

అని కమిషనర్ అనగానే కార్పొరేటర్లు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. పెండింగ్ పనుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చి వెళ్లిపోయారు. ఖమ్మం కార్పొరేషన్‌లో వివిధ రకాల పనులు పెండింగ్‌లో ఉండటంతో ప్రజల నుంచి కార్పొరేటర్లపై తీవ్ర ఒత్తిడి వస్తోంది. ఇళ్ల నిర్మాణాల అనుమతులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు మ్యుటేషన్, కొత్త పింఛన్లు దేనికి దరఖాస్తు చేసినా ఫలితం లేకుండా పోతోంది. వీటి గురించి ప్రజలు కార్పొరేటర్లను ప్రశ్నిస్తున్నారు. అలాగే డివిజన్లలో అభివృద్ధి పనులపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, 21వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 25 మంది అధికార పార్టీ కార్పొరేటర్లు శుక్రవారం సాయంత్రం కమిషనర్ సందీప్‌కుమార్ ఝాను కలిశారు. పెండింగ్ పనులపై చర్చించేందుకు సెక్షన్ 88 డీ ప్రకారం ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అయితే దీనిపై వారితో మాట్లాడేందుకు కమిషనర్ విముఖత వ్యక్తం చేయడంతోపాటు.. సమస్యలుంటే కాగితంపై రాసి ఇవ్వాలని సూచించడంతో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అసంతృప్తి వ్యక్తంచేశారు. ధ్రువపత్రాలు, అనుమతులు రావడం లేదని, ప్రజలు ప్రశ్నిస్తున్నారని వివరించారు. అందుకు కమిషనర్ తీవ్రంగా స్పందించారు. బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా? బెదిరిస్తే బదిలీ చేయించుకుని వెళ్లిపోతా... మంత్రితో రేపు మాట్లాడతా... ఆయనఘాటుగా స్పందించడంతో డిప్యూటీ మేయర్, కార్పొరే టర్లు చేసేదేంలేక ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చి వెళ్లిపోయారు.

ఆధార్ సీడింగ్ పేరుతో

డబ్బులు లాగేశాడు

- వ్యాపారిఖాతా నుంచి రూ.97వేలు డ్రా
- కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

కూసుమంచి, జనవరి5: జీఎస్టీ వచ్చినందున బ్యాంకు ఖాతాకు ఆధార్‌నెంబరు జతపర్చాలంటూ.. ఓ సైబర్ నేరగాడు రూ.97వేలు లాగేశాడు. ఈ ఘటన శుక్రవారం కూసుమంచిలో వెలుగుచూసింది. మండల పరిధిలోని ఎర్రగడ్డతండాలో గరిణె రామకృష్ణ అనే వ్యక్తి చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి ఆంధ్రాబ్యాంకు పాలేరు బ్రాంచ్‌లో ఖాతా ఉంది. గురువారం మధ్యాహ్నం రామకృష్ణకు ఫోన్ వచ్చింది. హిందీ భాషలో మాట్లాడుతూ తాము ఆంధ్రాబ్యాంకు మెయిన్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. కొత్తగా జీఎస్టీ వచ్చినందున బ్యాంకు ఖాతా తిరిగి ఆధార్ సీడింగ్ చేయాల్సి ఉందని, ఆధార్ నెంబరు చెప్పాలని కోరాడు. నిజమేనని భ్రమపడిన రామకృష్ణ ఆధార్‌నెంబరు చెప్పాడు. సదరు ఖాతాదారుడి సెల్‌కు వన్‌టైమ్ పాస్‌వర్డు వచ్చింది. సదరు సైబర్ నేరగాడు మరో మారు కాల్ చేసి ఓపీటీ నంబర్ అడిగాడు. ఈ నంబరు చెప్పటంతో అతడి ఖాతాలో రు.99వేల ఉండగా 97వేలు ఆన్‌లైన్‌లో డ్రా చేసుకున్నాడు. శుక్రవారం డబ్బులన్నీ డ్రా అయినట్లుగా మెస్సేజ్ చూసుకున్నాడు. వెంటనే కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రఘు కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.


నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?

పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

నేడు ఇరుజిల్లాల్లో మంత్రి పర్యటన

- సీఎంవో ప్రత్యేకాధికారి స్మితాసబర్వాల్, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి కూడా...
- భగీరథ పనుల పరిశీలన

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం కలెక్టరేట్/అశ్వాపురం, జనవరి 5: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయనతోపాటు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎంవో ప్రత్యేకాధికారి స్మితా సబర్వాల్ ఉదయం 7గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి హెలిక్యాప్టర్ ద్వారా నేరుగా మణుగూరు చేరుకుంటారు. అక్కడ 8:30కి రథంగుట్టపై మిషన్‌భగీరథ ఇన్‌టేక్ వెల్‌ను సందర్శిస్తారు. మంత్రి తుమ్మల మణుగూరు నుంచి 10:15కి మరిపెడ గురుకులానికి చేరుకుంటారు. అక్కడి నుంచి తిరుమలాయపాలెం మండలం మాదిరిపురానికి 11గంటలకు చేరుకుంటారు. అక్కడ నీటిశుద్ధికేంద్రాన్ని పరిశీలించి మిషన్ భగీరథ పనులపై మంత్రి తుమ్మల సమీక్షిస్తారు. మధ్యాహ్నం 2:15కు కరీంనగర్ తిమ్మాపూర్ చేరుకుంటారు. అక్కడ 3 గంటలకు తిమ్మాపూర్ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు వెళ్తారు.





సీఎంవో ప్రత్యేకాధికారి స్మితా సబర్వాల్ అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం వద్ద ఇన్‌టేక్‌వెల్, సంపుల నిర్మాణాలు పరిశీలించిన అనంతరం మిట్టగూడెం రథంగుట్ట వద్ద సంబంధిత అధికారులతో పథకం తీరు తెన్నులపై సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం 10గంటలకు మహబూబాబాద్ జిల్లాకు వెళ్లనున్నారు. వీరి పర్యటనను మిషన్‌భగీరథ డీఈ ఏసుబాబు ధ్రువీకరించారు.

రామాలయంలో పడమర ముఖ ద్వారానికి

ఇత్తడి కవచం పనులు షురూ

- రూ.21 లక్షలతో 500 కిలోలు వినియోగం
- శ్రీరామనవమి నాటికి పూర్తి చేసేందుకు కసరత్తు

భద్రాచలం, జనవరి 5: భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి ప్రధాన ఆలయంలోని పడమర ముఖద్వారానికి ఇత్తడి కవచం పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాచలానికి చెందిన శ్రీచక్రా సిమెంట్స్ ఎండీ నేంద్రగంటి కృష్ణమోహన్ రూ.21 లక్షలను ఇత్తడి కవచం ఏర్పాటుకు విరాళంగా అందజేశారు. ఈ పనులు శ్రీరామనవమి నాటికి పూర్తయ్యేలా చేపడుతున్నారు. ఈ పనుల ప్రారంభ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం డీఈ వి.రవీంద్రనాథ్, ఈవో సీసీ అనిల్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం


బహుమతి ప్రదాన దృశ్యం

'ముగ్గులు తెలంగాణ సంస్కృతిలో భాగం'

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 5: ముగ్గులు తెలంగాణ సంస్కృతిలో భాగమని నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని 12, 14, 15, 16 డివిజన్లలో జరిగిన ముగ్గుల పోటీల్లో ఎమ్మెల్యే దంపతులు పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మి పాల్గొన్నారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

సంక్షిప్తం

సమస్యల పరిష్కారానికి టీ మాస్ ఆందోళన

ఖమ్మం అర్బన్, జనవరి 5: ప్రభుత్వం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే టీ మాస్ ఆందోళనలు ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లాకార్యదర్శి, టీ మాస్ రాష్ట్ర నేత నున్నా నాగేశ్వరరావు అన్నారు.. నగరంలో టీ మాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా ఆయన స్థానిక 12వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. నగరంలో ప్రజల సమస్యలను గుర్తించేందుకు టీ మాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేచేపట్టామన్నారు. ఈనెల 19వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు ఎర్రా శ్రీకాంత్ ఎం.ఉపేందర్, ఎంఏ జబ్బార్, మొహరున్నీసాబేగం పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో పైపులైన్ పనులు ప్రారంభం

మయూరిసెంటర్, జనవరి 5: ఖమ్మం నగరంలో 24వ డివిజన్‌లో మిషన్ భగీరథలో భాగంగా 16 కి.మీ పైపులైన్ పనులను శుక్రవారం మేయర్ బత్తుల మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటికి నల్లా కార్యక్రమంలో భాగంగా పైపులైన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, మాజీ ఎంపీటీసీ శేఖర్, రాము, కోటి, వెంకటేశ్వరరావు, రాధిక, శాంత, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలి: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 5: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న అన్‌ట్రైన్డ్ అభ్యర్థులు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్‌లో శిక్షణకు దరఖాస్తు చేస్తున్న వారు అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని డీఈవో వాసంతి తెలిపారు. అభ్యర్థుల ఎంపిక, అధ్యయన కేంద్రాల వివరాలు డీఈవో కార్యాలయ నోటీసు బోర్డు, ఎంఈవో కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు. సర్వీస్ సర్టిఫికెట్, విద్యార్హత సర్టిఫికెట్లతో సంబంధిత అధ్యయన కేంద్రాల్లో పరిశీలించుకోవాలన్నారు.

ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 5: నగరంలోని బ్రాహ్మణబజార్ శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్నాయి. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల బదరీనారాయణాచార్యులు తిరుప్పావై దివ్య ప్రవచనం చేస్తున్నారు. మాసమంతా ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ ప్రవచనాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపడాలి

పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్


సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు, మాట్లాడుతున్న సీపీ ఇక్బాల్ (ఇన్‌సెట్‌లో)

ఖమ్మం క్రైం, జనవరి 5: కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పోలీస్ సంబంధిత అవసరాలను తీర్చేందుకు సమష్టి కృషిచేయాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు టైం మేనేజ్ మెంట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. శాఖాపరమైన సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్‌చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో ల్యాప్ ట్యాప్‌లను అందజేస్తామన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ కె. సురేష్‌కుమార్, తదితర ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్ 1098 పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌బజార్, జనవరి 5: స్కోప్ ఆర్డీజీఏఎ, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'బాలల స్నేహపూరిత ప్రదేశాలు, బాల్య వివాహల ద్వారా బాలల కలలకు తాళం వేయవద్దు' అనే పోస్టర్‌ను పోలీస్‌కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆవిష్కరించారు. బాలల హక్కులు కాపాడటంలో ప్రతీఒక్కరు చొరవ చూపాలన్నారు. హక్కులకు భంగం కలిగితే 1098కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డీ జీఏఎకో ఆర్డినేటర్ అరుణ్‌సందీప్, చైల్డ్‌లైన్‌కో ఆర్డినేటర్ శ్రీనివాస్, డాక్టర్ కూరపాటిప్రదీప్, రఘురాం, కొండల్, భారతి, నాగమణి పాల్గొన్నారు.

నగరంలో కమిషనర్ పర్యటన


డ్రెయినేజీను పరిశీలిస్తున్న మేయర్

మయూరిసెంటర్, జనవరి 5: ఖమ్మం నగరంలో కార్పొరేషన్ పరిధిలో 37వ డివిజన్‌లో నగర కమిషనర్, మేయర్‌లు శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీలను సందర్శించి డ్రెయినేజీలో మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లో పలు మురుగు డ్రెయినేజీలను సందర్శించి పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తంచేశారు.

యువతకు ఉపాధి శిక్షణ

మయూరిసెంటర్, జనవరి 5: నిరుద్యోగ యువతీ యువకులకు ఒక నెల పాటు సేల్స్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ పీజీడీసీఏ, స్పోకెన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఉచిత శిక్షణఇస్తున్నట్లు మణి టెక్నాలజీ సంస్థ నిర్వాహకులు వేముల మమత తెలిపారు. శుక్రవారం నగరంలో సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా కోర్సులను ఉచితంగా అందిస్తూ హైదరాబాద్‌లోని రిలయన్స్ మార్ట్‌లలో ఉపాధి కల్పిస్తారన్నారు. ఈనెల8 నుంచి తరగతులు మొదలవుతాయని తెలిపారు.

రూ.70 వేల గుట్కా పట్టివేత

ఖమ్మం క్రైం, జనవరి 5: నగరంలో రూ.70వేల విలువ చేసే గుట్కాను టుటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. స్థానిక లెనిన్ నగర్‌కు చెందిన దారా రవికుమార్ అనే వ్యాపారి ఇంట్లో గుట్కా ప్యాకెట్లను నిల్వచేసినట్లు సమాచారం మేరకు పోలీసులు దాడిచేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సొసైటీ సభ్యత్వాలను పెంచాలి

రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మదన్‌మోహన్‌రావు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సొసైటీ నాయకులు

బైపాస్‌రోడ్డు, జనవరి 5: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు జిల్లాలో సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ముమ్మరం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి కే. మదన్‌మోహన్‌రావు సంఘ సభ్యులకు సూచించారు. ఖమ్మంలోని ఐఎంఏ హాలులో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మదన్‌మోహన్‌రావు మాట్లాడారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సొసైటీ 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, రవీందర్, విజయ్‌కుమార్, ఉపేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, చంద్రమోహన్, రాజేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థలో ఆయాలదే కీలక పాత్ర

ఐసీడీఎస్ ఆర్జేడీ రాములు


మాట్లాడుతున్న ఐసీడీఎస్ ఆర్‌జేడీ రాములు

కమాన్‌బజార్, జనవరి 5: అంగన్‌వాడీ వ్యవస్థలో ఆయాలదే కీలక పాత్ర అని ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రాములు అన్నారు. శుక్రవారం నగరంలోని టేకులపల్లిలో గల మహిళా ప్రాంగణాన్ని ఆయన సందర్శించారు. అక్కడ శిక్షణ పొందుతున్న నూతన అంగన్‌వాడీ ఆయాల తో ఆయన మాట్లాడారు.

ఉద్యోగం చిన్నదని భావించకుండా చిన్నపిల్లలకు గర్భిణీ, బాలింతలకు సేవ చేస్తున్నట్లు భావించాలన్నారు. పిల్లలను శుభ్రంగా ఉంచడం కేంద్రాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలను కేంద్రాలకు సకాలంలో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో రాయపూడి వరలక్ష్మీ, సీడీపీవో కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 5: స్థానిక డీఈవో కార్యాలయంలో శుక్రవారం ఎస్‌టీయు డైరీ, క్యాలెండర్‌ను డీఈవో వాసంతి ఆవిష్కరించారు. చక్కటి సమాచారంతో ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నెల్లూరి శేషయ్య, ఎస్. బాబు, సోందు, సీనియర్ నాయకులు సురేష్‌బాబు, వెంకటేశ్వర్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీ ఉద్యోగిని హత్య.. సిబ్బంది నిరసన

నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

నివాళులు అర్పించిన చైర్‌పర్సన్ కవిత, సీఈవో


నిరసన వ్యక్తంచేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత, సీఈవో మారుపాక నాగేశ్, సిబ్బంది

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 5: ఇల్లెందు సమీపంలో భర్త చేతిలో హత్యకు గురైన బండారి పద్మ హత్యోదంతం జడ్పీ సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. గురువారం సాయంత్రం వరకు సహచర ఉద్యోగులతో కలిసి విధులు నిర్వహించిన పద్మ శుక్రవారం ఉదయం తెల్లవారే సరికి హత్యకు గురైందన్న విషయంతో సిబ్బంది తీవ్రమనోవేదనకు గురయ్యారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో టైపిస్ట్‌గా పనిచేసే పద్మ అందరితోనూ కలివిడిగా ఉంటుంది. జడ్పీలో జరిగే ప్రతివేడుకల్లోనూ ఉత్సాహంగా పాల్గొనే పద్మ హత్యకు గురైందన్న వార్త సిబ్బందిని దిగ్భ్రాంతికి లోనుచేసింది. శుక్రవారం ఉదయం సిబ్బంది నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. విధులను బహిష్కరించి జడ్పీ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. హత్యకు పాల్పడిన నిందితుణ్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిబ్బంది నిరసనకు జడ్పీచైర్పర్సన్ గడిపల్లి కవిత, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్ పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు నడింపల్లి వెంకటపతిరాజు, మల్లెల రవీంద్రప్రసాద్, భానుమూర్తి, పద్మావతి, శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

గాయపరిచిన కేసులో ఆరు నెలలు జైలు

ఖమ్మం లీగల్, జనవరి 5: కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన వ్యక్తిని గాయపరిచిన కేసులో నిందితుడైన కోలా రామకృష్ణకు ఖమ్మం మూడో అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయమూర్తి 2 ఫిబ్రవరి 2016 నాడు ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పగా నిందితుడు జిల్లాకోర్టులో అప్పీల్ చేసుకోగా జిల్లా న్యాయమూర్తి ఎం. లక్ష్మణ్ శుక్రవారం కింద కోర్టు విధించిన శిక్షను 6 నెలలకు తగ్గిస్తూ తీర్పుచెప్పారు.

సంక్షిప్తం

'బాధిత మహిళలకు అండగా నిలవాలి'

ఖమ్మం లీగల్, జనవరి 5:ప్రభుత్వం ఏర్పాటుచేసిన సఖి సంస్థ బాధ్యులు బాధిత మహిళలకు అండగా నిలవాలని జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. ఇటీవల నియమి తులైన స్వచ్ఛంద సంస్థ బాధ్యులు శుక్రవారం న్యాయ మూర్తిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసహాయం, పోలీసు సహాయం, వైద్యసహాయం వంటివన్నీ ఒకే కేంద్రంలో లభ్యమయ్యే ఈ సఖి కేంద్రంలో సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని న్యాయ మూర్తి సూచించారు. మహిళలకు మరియు మైనర్ బాలికలకు వారికి అవసరమైన పుడు తక్షణమే స్పందించి సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లలిత, సాయి సంగీత పాల్గొన్నారు.

వెనక్కు దూసుకెళ్లిన కారు.. తృటిలో తప్పిన ప్రమాదం

ఖమ్మం క్రైం, జనవరి 5: నగరంలోని బైపాస్‌రోడ్‌లో శుక్రవారం కారు వెనక్కు దూసుకెళ్లి భయోత్పాతం కలిగించింది.. స్థానిక ఎస్‌బీఐ ముందు నిలిపిఉంచిన కారును స్టార్ట్‌చేస్తున్న క్రమంలో కారు ఒక్కసారిగా వెనక్కు దూసుకుపోయింది.. పక్కనే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గోడను తగిలి ఆగిపోయింది.. కారును స్టార్ట్ చేసిన క్రమంలో రివర్స్ గేర్‌లో ఉండగా డ్రైవర్ క్లచ్‌పై కాలువేయటంతో వేగంతో వెనక్కు దూసుకు పోయింది.. గోడఉన్న కారణంగా దానికి గుద్దుకొని ఆగింది లేకపోతే పూర్తిగా అండర్ గ్రౌండ్‌లోకే పల్టీకొట్టేది. కాగా ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. గతంలో కొది రోజుల క్రితం అక్కడే మరొక కారు అదుపుతప్పి ప్రహరీ గోడను గుద్దుకొని నిలిచి పోయిన విషయం విదితమే.

'సామాజిక తెలంగాణే లక్ష్యం'

మయూరిసెంటర్, జనవరి 5: అనేకమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యం అని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యురాలు బి.హైమావతి అన్నారు. శుక్రవారం మంచికంటి భవనంలో జరిగిన టీమాస్ నియోజకవర్గం, మండల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో యర్రా శ్రీనివాసరావు, నర్సయ్య, విక్రమ్, టి.లింగయ్య, జబ్బార్, మీరా, నవీన్‌రెడ్డి, సులోచన, అమరావతి, రమ్య, మోహరున్నీసాబేగం పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

ఆదిత్య	ఒక్కక్షణం
తిరుమల	జుమాన్జీ
వినోద	ఎంసీఏ
శ్రీనివాస	హలో
నర్తకి	ఖాకీ
సుందర్	ఇన్సిడియస్
కిన్నెరసాని	2 కంట్రీస్

రోజూ ఉక్కిరిబిక్కిరి..

డంపింగ్‌యార్డు పొగతో జనం అవస్థలు
వ్యాధులబారిన పడుతున్న ప్రజలు
ఏళ్లతరబడి చోద్యం చేస్తున్న అధికారులు

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 5: రాక్షసరాజు రావణుడి చనిపోయినప్పుడు పెట్టిన చితిఎప్పుడూ కాలుతూనే ఉంటుందట. అందుకే ఎప్పుడూ రగులుతూ ఉండేదానిని రావణ కాష్టం అంటారు. నగరంలోని డంపింగ్ యార్డు పరిస్థితి కూడా అలాగే తయారయింది. దానవాయిగూడెం సమీపంలో సుమారు 35 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో చెత్త తడిసి విపరీతమైన దుర్వాసనకు తోడు డంపింగ్ యార్డులో చెత్త వల్ల అనారోగ్యం పాలవుతున్నామని అక్కడి ప్రజలు, సాక్షాత్తు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అయినప్పటికీ డంపింగ్ యార్డును తరలించకపోవడంతో కొందరు చెత్తకు నిప్పుపెట్టడం ప్రారంభించారు. దీంతో విపరీతమైన పొగ, ఒక్క దానవాయిగూడెం, రామన్నపేటవాసులే కాకుండా నగరంలోని రాపర్తి నగర్, బీసీ కాలనీ, మామిళ్లగూడెం, త్రీటౌన్ ప్రాంతం, మయూరిసెంటర్ తదితర ప్రాంతాలే కాకుండా గాలి ఎటు వీస్తే ఆయా ప్రాంతాల్లో పొగ వ్యాపించి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. డంపింగ్‌యార్డు వద్ద పర్యవేక్షణకు ఉద్యోగులున్నా డంపింగ్‌యార్డులో చెత్తకు తరచూ నిప్పు రాజుకుంటూనే ఉంది.

కాగా మల్లెమడుగు సమీపంలో ప్రభుత్వ భూమిని డంపింగ్‌యార్డు కోసం కేటాయించి అక్కడకు డంపింగ్ యార్డును తరలించుదామని నిర్ణయించారు. ఆ మేరకు నగర మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిషనర్ సందీప్‌కుమార్ ఝూ సదరు స్థలాన్ని సందర్శించి అక్కడ ఒక ఉద్యోగిని కూడా కేటాయించారు. అయితే మల్లెమడుగు, పరిసర ప్రాంతాల ప్రజలు ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డులో గుంతలు తీసి చెత్తను పూడ్చాలని ఒక ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ ఆచరణలో అమలు కాలేదు. ప్రకటనలే తప్ప కార్యాచరణ లేకపోవడంతో ప్రజలకు పొగ, దుర్వాసనతో అవస్థలు తప్పడంలేదు.


మంటలు, పొగలతో డంపింగ్ యార్డు

డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించాలని ధర్నా


కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కాలనీవాసులు

ఖమ్మం కార్పొరేషన్: నగర పరిధి దానవాయిగూడెం సమీపంలోని డంపింగ్ యార్డు వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్యను తీర్చాలంటూ టీఎన్‌జీవో కాలనీవాసులు, పలు పార్టీల నేతలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డులోని చెత్త తరచూ తగులబడటంతో పొగతో నివసించలేకపోతున్నామంటూ డంపింగ్ యార్డుకు చెత్త తరలించే వాహనాలను నిలిపివేశారు. టీఎన్‌జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మోహన్ నాయుడు, అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు, నాయకులు నాగచారి, విజయ్, హరి, హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో తొలుత బైపాస్‌రోడ్డు వద్ద ధర్నా నిర్వహించారు. 36వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ నాగండ్ల దీపక్‌చౌదరి, సీపీఐ నాయకుడు, 28వ డివిజన్ కార్పొరేటర్ బీజీ క్లైమెంట్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.

ఎన్నెస్పీ గుడిసెవాసులకు త్వరలో ఆశ్రయం


గుడిసెవాసులతో మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 5: గతంలో సీఎం కేసీఆర్ హామీ మేరకు ఎన్నెస్పీ గుడిసె వాసులకు ఆశ్రయం కల్పించేందుకు కృషిచేస్తామని టీఆర్ఎస్ నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణ పేర్కొన్నారు. మమత రోడ్డులోని ఎన్ఎస్‌పీ కాల్వలపై గుడిసెలు వేసుకున్న వారిని అధికారులు గతంలో తొలగించారు. తమకు ఆశ్రయం కల్పించాలని వారంతా కృష్ణను ఆశ్రయించారు. దీంతో ఆయన శుక్రవారం గుడిసెలు కూల్చివేసిన ప్రదేశాన్ని సందర్శించారు. ఆశ్రయం కల్పిస్తామని ముఖ్యమంత్రి కూడా హామీఇచ్చారన్నారు.

ప్రకటన

నా క్లైంట్ గద్దం మల్లేశ్వరరావు, S/o రామయ్య, R/o పల్లిపాడు, వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు మూడు సంగ్యా, మూడు శ్రీను S/o పూల్‌సింగ్ ల నుండి అమ్మపాలెం రెవిన్యూ సర్వేనెం. 585/ఎ, విస్తీర్ణం: య.1-12 కుంటల భూమిని క్రయంపొంది అగ్రిమెంట్ పొంది యున్నారు. ఇట్టి భూమిపై నా క్లైంట్ గద్దం మల్లేశ్వరరావు ఖమ్మం జిల్లా జడ్జి గారికి కోర్టు నందు దావా నెం. SR.No. 15/2018 దాఖలు చేసియున్నారు. ఇట్టి భూమిపై ఎవరైనను ఎలాంటి లావాదేవీలు, క్రయ విక్రయాలు మూడు శ్రీను, సంగ్యా మరియు పత్రా ప్రేమ్‌కుమార్‌లతో జరిపిన యెడల వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేయు చున్నాము.

తూము సుదర్శన్‌రావు
అడ్వకేట్, ఖమ్మం
సెల్: 9848935454

టీ-20 విజేత భద్రాద్రి

రెండోస్థానంలో ఖమ్మం జట్టు
కొత్తగూడెంలో ముగిసిన నాలుగు జిల్లాల లీగ్


రన్నరప్‌గా నిలిచిన ఖమ్మం జట్టుతో డీఎస్పీ, ఉమ్మడి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు

కొత్తగూడెం పోస్టాఫీస్‌సెంటర్, జనవరి5: గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న టీ-20 జోనల్ స్థాయి విజేతగా జిల్లా జట్టు నిలిచింది. రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా జి.వెంకటస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభించింది. మూడు రోజులుగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 8 జోన్లుగా విభజించారు. రాష్ట్రవ్యాప్తంగా 32జట్లు వివిధ జిల్లాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా కొత్తగూడెంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జట్లు పాల్గొన్నాయి.

ఫైనల్‌లో తలపడిన ఖమ్మం, కొత్తగూడెం

ఈ జోనల్ క్రికెట్ పోటీలు ఫైనల్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జట్టుతో ఖమ్మం జట్టు తలపడింది. జిల్లా జట్టు జోనల్ విజేతగా నిలిచింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భద్రాద్రి కొత్తగూడెం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో టోర్నీలో అత్యధికంగా ఐదువికెట్ల నష్టానికి 209 పరుగులు సాధించింది. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని డీఎస్పీ ఎస్ఎం. అలీ అన్నారు. పోటీలు ముగింపు సందర్భంగా బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్ తదితరులు మాట్లాడారు.

ఖమ్మం

రోడ్డు భద్రత బిల్లుకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం అర్బన్, జనవరి 5: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రోడ్డు భద్రత బిల్లును ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఆర్టీఏ కార్యాలయం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి తుమ్మా విష్ణువర్దన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తెచ్చిన నూతన సవరణ బిల్లువల్ల ట్రాన్స్ పోర్ట్ కార్మికులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు.

సంక్షిప్తం

నెట్‌కు ఎస్‌బీఐటీ అధ్యాపకుల ఎంపిక

మయూరిసెంటర్, జనవరి 5: ఇటీవల నిర్వహించిన నేషనల్ ఎలిజిబులిటి టెస్ట్ (ఎన్‌ఈటీ) పరీక్షలో తమ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు క్వాలిఫై అయినట్టు ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ చింతనిప్పు లాలయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న షీలా స్రవంతి, ఈసీఈ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న మహ్మద్ హఫీజుద్దీన్ నీట్ పరీక్షలో అర్హత సాధించినట్టు తెలిపారు. క్వాలిఫై అయిన వారికి కరస్పాండెంట్ లాలయ్య, డైరెక్టర్స్ ఎస్‌వీ. సూర్యనారాయణ, కొండపల్లి రామారావు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 5: లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎన్నెస్పీ పాఠశాలకు సుమారు రూ. 11వేల విలువైన క్రీడా సామగ్రిని వితరణ చేశారు. కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ డాక్టర్ కాసా మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రధర్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ సంగీత, లయన్‌క్లబ్ జోనల్ చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, మోత్కూరి పాపారావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ మాయలో తెలంగాణ మగ్గుతోంది'

కామేపల్లి, జనవరి 5: కేసీఆర్ మాయలో తెలంగాణ రాష్ట్రం మగ్గుతోందని టీజేఏసీ జిల్లా కన్వీనర్ డాక్టర్ పాపారావు అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రసాధన కోసం కోదండరాం, యువత ఎనలేని కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే మన ఉద్యోగాలు మనకి నిరుద్యోగ సమస్య ఉండదని మాయమాటు చేప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ హామీలను అమలు చేయటం లేదని విమర్శించారు. ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్న యువతపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్న కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చిర్రా రవి, బద్రునాయక్, వీరన్ననాయక్,రాము తదితరులు పాల్గొన్నారు.

'అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలి'

కామేపల్లి, జనవరి 5: తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల కరుణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయం ఎదుట వాల్‌పోస్టర్‌లను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరబాబు, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌తోనే బంగారు తెలంగాణ

పార్టీ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

రఘునాథపాలెం, జనవరి5: టీఆర్‌ఎస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోయచెలక, రేగులచెలక, కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి, బూడిదంపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన పార్టిదిమ్మెలను, పార్టిపతాకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు అభివృద్ది జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమం, అభివృద్ది రెండు కళ్లగా భావించి ముందుకు సాగుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను చవి చూసిన ముఖ్యమంత్రి తన ప్రాణాలను అడ్డుపెట్టి తెలంగాణ సాధించుకున్నామన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కష్టాలు తెలిసి దేశంలో ఎక్కడా లేని విదంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రం అంధకారంలోకి పోతుందన్న ప్రతిపక్షాలకు వ్యవసాయానికి 24గంటల విద్యుత్ చెంపపెట్టు లాంటిదన్నారు. ప్రతిపక్షాలకు తావు లేకుండా వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. నాకు అవకాశం కల్పించిన మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరించేందకు కృషి చేస్తానన్నారు. ఎవరికి ఎలాంటి కష్టమొచ్చినా నేరుగా నాదగ్గరకు రావొచ్చన్నారు. తొలుత శారద కాలేజి నుంచి కార్యక్రమం జరిగే అన్ని గ్రామాల్లో సుమారు వెయ్యి మోటార్ సైకిళ్లతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాళోత్ శాంత, జడ్పీటీసీ వీరునాయక్, ఆత్మచైర్మన్ మెంటెం రామారావు, యండపల్లి సత్యం, మాదంశెట్టి హరిప్రసాద్, సర్పంచ్ మేళ్లచెర్వు రాంప్రసాద్, వడ్డె ప్రసాద్, చెరుకూరి పూర్ణ, శివయ్య, కొటెముక్కల వెంకటేశ్వర్లు, గుత్తా రవి, దొంతు సత్యనారాయణ, రామారావు, ఉయ్యూరు వెంకటనారాయణ, పిన్ని కోటేశ్వరరావు, వెంకట అప్పారావు, మందడపు నర్సింహారావు, మంద డపు సుధాకర్, సర్పంచ్ చెన్ను లింగం, చెరుకూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదింటి పెద్దకొడుకు కేసిఆర్

ప్రతి పేదింటి పెద్దకొడుకు సీఎం కేసిఆర్ అని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శుక్ర వారం మండలంలోని రేగులచెలక, కోయచెలక, కోటపాడు, ఎన్వీ బంజర, మంచుకొండ గ్రామాల్లో కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండలంలో 54మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు రాగా ఎమ్మెల్యే స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు అందించే కార్యక్రమం చేపట్టారు. రబీ నుంచి రైతులకు పెట్టుబడి నాలుగు వేల రూపాయల చెక్కు లను కూడా నేరుగా లబ్ధిదారులకే అందించ నున్నామన్నారు. గత ప్రభుత్వాల సమయంలో లబ్దిదారులు చెప్పులరిగేల తిరిగినా పని అవుతందన్నా గ్యారంటీ లేదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాళోత్ శాంత, జడ్పీటీసి వీరునాయక్, ఏఎంసి వైస్ చైర్మన్ మందడపు నర్సింహారావు, ఆత్మ చైర్మన్ మెంటెం రామారావు, తాహశిల్దార్ తిరుమలాచారి, ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, ఆర్ఐ క్రాంతి కుమార్, వీఆర్వో అన్నం రవికుమార్, సర్పంచ్‌లు మేళ్లచెర్వు రాంప్రసాద్, చెన్ను లింగం, యండపల్లి సత్యం, మాదంశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

డివిజన్ టీడీపీ కమిటీల నియామకం



నియామకపు పత్రాలను అందిస్తున్న కూరపాటి వెంకటేశ్వర్లు

మామిళ్లగూడెం, జనవరి 5: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నగరంలోని 1, 49, 50 డివిజన్ల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఆళ్లవెంకటేశ్వర్లు, రెడ్యానాయక్ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు మద్దినేని స్వర్ణకుమారి, అడహక్‌కమిటీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. 1వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఆళ్లవెంకటేశ్వర్లు, పందుల రామయ్య, 49వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా కోల సత్యనారాయణ, బోడు సురేష్, 50వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా గుగ్గిళ్ల శ్రీరామ్, ఉప్పతల విజయ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గొడ్డేటి మాధవరావు, సంపత్, జాన్‌భి తరులు పాల్గొన్నారు.

'హక్కులను కాపాడుకునేందుకు లంబాడాలు ఐక్యంగా నడవాలి'

కామేపల్లి, జనవరి 5: తెలంగాణ రాష్ట్రంలో లంబాడాల హక్కులను కాపాడుకునేందుకు లంబాడా సోదరులు ఐక్యతతో నడవాలని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి బోడ మంగ్యాజీనాయక్ అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలపై జరుగుతున్న దాడులకు ప్రధాన కారణం లంబాడాలు ఐక్యతతో లేకపోవటమేనని, ప్రభుత్వం దాడులను నియంత్రించాలన్నారు. లంబాడాలు ఆదివాసులకు ఏమి అన్యాయం చేశారని దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఆదివాసులను సోదరులుగా బావించి కలిసి మెలిసి నడుచుకుంటున్నామన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలని ఆదివాసులు ధర్నాలు చేయటం బాధాకరమన్నారు.

ఈకార్యక్రమంలో నాయకులు అజ్మీర రాందాస్‌నాయక్,గోపినాయక్,శివనాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం'

మయూరిసెంటర్, జనవరి 5: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఖమ్మం నగరంలో గుమస్తాల భవనంలో ఎస్. రమ్య అధ్యక్షతన జరిగిన పట్టణ మూడో మహాసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో టీఆర్‌ఎస్ అధికారంలోకి రాక ముందు కేజీ టూ పీజీ విద్య, ఉచిత విద్య అమలుచేస్తానని చెప్పి హామీని పూర్తిగా విస్మరించారన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని యూనివర్సిటీలో ఈసీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు రాష్ట్రంలో 4200 పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో మూసివేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఈ సభలో అశోక్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవానీ, టి. లింగయ్య, యర్రా శ్రీను, రమ్య, సాగర్, విజయ్, స్వాతి, నందిని, శిరీష, సాయి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ విషయాన్ని మరిచిన కేంద్ర ప్రభుత్వం'

బైపాస్‌రోడ్డు, జనవరి 5: అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం మరిచిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి బీజేపీ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా వర్గీకరణ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం బీజేపీ నాయకులు కొండపల్లి శ్రీధర్‌కు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తూరుగం టి అంజయ్య మాదిగ, ఈదయ్య మాదిగ, వెంకటేశ్వర్లు, కూరపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కూరగాయలు

రకం	కిలో ధర(రూపాయల్లో)
8 టమోట	10
8 వంకాయ	20
8 బెండకాయ	38
8 పచ్చిమిర్చి	24
8 కాకరకాయ	30
8 బీరకాయ	40
8 క్యాబేజీ	16
8 క్యారెట్	54
8 దొండకాయ	28
8 ఆలుగడ్డ	16
8 గోరుచిక్కుడు	34
8 దోసకాయ	24
8 సొరకాయ	10
8 పొట్లకాయ	24
8 చిక్కుడు	40
8 చామగడ్డ	44
8 కంద	60
8 బీట్‌రూట్	34
8 బీన్స్	40
8 ముల్లంగి	40
8 క్యాప్సికం	60
8 ములక్కాయ(1)	10
8 బచ్చలకూర	3
8 పాలకూర	3
8 తోటకూర	2.5
8 గోంగూర	2
8 కొత్తిమీర	10
8 ఉల్లిగడ్డలు	45

ఖమ్మం స్పోర్ట్స్

పాతకాల్వ తూములో సిల్టు తొలగింపు

బోదులబండ(నేలకొండపల్లి),జనవరి, 5: పాలేరు పాతకాల్వ తూముల్లో పేరుకుపోయిన సిల్టును తొల గించే పనిని శుక్రవారం 29వ తూములో రైతులు ప్రారంభించారు. పాలేరు పాతకాల్వకు పూర్తిస్థాయిలో లైనింగ్ చేయించినప్పటికీ, తూములను వదిలివేశారు. దీంతో తూములన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి నీరు కదలని పరిస్థితి ఏర్పడింది. రైతులు ఎంపీకి మొరపెట్టుకోగా, ఎంపీ జేసీబీని పంపటంతో సిల్టు తొలగింపు పనిని రైతులు చేపట్టారు. కార్యక్రమంలో బోదులబండ ఎంపీటీసీ సభ్యుడు అనగాని నర్సింహారావు, రైతులు ఏటుకూరి వీరయ్య, కాకాని రాంబాబు, తెలగమళ్ళ నాగభూషణం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

నేలకొండపల్లి,జనవరి5: మండల పరిధిలోని తిరుమలాపురం సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇరువురికి గాయాలైనాయి. చెర్వుమాధారంకు చెందిన పసుపులేటి భద్రయ్య తన ద్విచక్ర వాహనంపై నేలకొండపల్లి నుంచి చెర్వుమాధారం వెళుతుండగా సదిశివపురం గ్రామానికి చెందిన కె.కృష్ణ తిరుమలాపురం పెట్రోలుబంకులో పెట్రోలు కొట్టించుకుని తన మోటార్‌సైకిల్‌పై బయటకు వస్తుండగా రెండు మోటారుసైకిళ్ళు ఢీకొన్నాయి. ప్రమాదంలో చెర్వుమాధారంకు చెందిన భద్రయ్య తలకు తీవ్ర గాయంకాగా, సదాశివపురానికి చెందిన కృష్ణకు స్వల్ప గాయాలైనాయి. ఇరువురిని 108 అంబులెన్సులో ఖమ్మం తరలించారు.

'జీవన భద్రత కల్పించాలి'

ఖమ్మం రూరల్, జనవరి 5: రాష్ట్రంలో దళితులకు భూమి, జీవన భద్రత కల్పించాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం, పెద్దతండా పరిధిలోని పీవీఆర్ గార్డెన్స్‌లో జిల్లా ప్రథమ జనరల్‌బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పెండింగ్‌ఫీజు విడుదల చేయాలన్నారు.

కాంగ్రెస్, టీడీపీ ఉపసంహరణ

ఎంపీటీసీ బరినుంచి ఉపసంహరించుకున్న అభ్యర్థులు • టీఆర్‌ఎస్‌కు మద్దతు • మంత్రి అభివృద్ధికి ఆకర్షితులై నిర్ణయం

కూసుమంచి, జనవరి 5: కూసుమంచి మండలం జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో బరిలో ఉన్న తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. టీఆర్‌ఎస్ అభ్యర్థిని బాణోతు వీరభద్రమ్మకు మద్దతుగా తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. జక్కేపల్లి ఎంపీటీసీ స్థానానికి ఈనెల 11 తేదీన ఉప ఎన్నిక జరుగనుండగా కాంగ్రెస్, టీడీపీ, టీఆర్‌ఎస్, సీపీఎం అభ్యర్థులు రంగంలో నిలిచారు. శనివారం ఉపసంహరణకు గడువు. ఈక్రమంలో ఎవరు ఊహించనివిధంగా కాంగ్రెస్ అభ్యర్థి బోడా ఉపేంద్రమ్మ, టీడీపీ అభ్యర్థి బాణోతు సక్కు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులు

మంత్రి తుమ్మలలోనే అభివృద్ధి

రాష్ట్ర రోడ్లు భవనాలశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి మద్దతుగా తాము నామినేషన్లు ఉపసంహరణ నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ అభ్యర్థి బాణోతు సక్కు, కాంగ్రెస్ అభ్యర్థి బోడా ఉపేంద్రమ్మ తెలిపారు. శుక్రవారం కూసుమంచిలో టీఆర్‌ఎస్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు భక్తరామదాసు పథకం ద్వారా సాగునీరు, మిషన్ భగీరథతో తాగునీరు. అన్ని గ్రామాలను, తండాలను కలుపుతుబీటీ రహదారులు నిర్మాణం చేశారని కొనియాడారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మతులు చేశారని తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధి తుమ్మలతోనే సాధ్యమవుతుందని గుర్తించినట్లు తెలిపారు. ఎంపీటీసీ కాలవ్యవధి కేవలం 10నెలల కాలం మాత్రమే ఉన్నందున తాము ఆయా పార్టీల ద్వారా గెలిచినా ప్రయోజనం ఉండదని తెలిపారు. దీంతో తాము టీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ రామచంద్రు, ఎంపీపీ వెంకటరెడ్డి, సీడీసీ ఛైర్మన్ జూకూరిగోపాలరావు, వీరవెల్లి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ రవికుమార్, బారి శ్రీను, సుధాకర్‌రెడ్డి, ఆసీఫ్‌పాష, మాదాసు ఉపేందర్‌రావు, మల్లిడి వెంకన్న, బారి వీరబద్రం, జర్పుల బాలాజీ, అహ్మదలి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు మండలంలో మంత్రి పర్యటన

తిరుమలాయపాలెం, జనవరి 5: రాష్ట్ర రహదారులు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం మండలంలో పర్యటించనున్నట్టు మంత్రి పీఏ తిలక్ తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తారన్నారు. మండలంలోని మాదిరిపురం వద్ద మిషన్ భగీరథ ఇన్‌టెక్ పనులను పరిశీలిస్తారని, అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నేలకొండపల్లి, జనవరి 5: మండల పరిధిలోని సుర్దేపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు కాలిపోయింది. గ్రామానికి చెందిన కర్నాటి కృష్ణ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఆయన ఆటో తీసుకుని బయటకు వెళ్లాడు. శ్రీకాంత్ భార్య మానస పొయ్యిమీద నెయ్యి పెట్టి పనులు చేసుకుంటున్నారు. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పొయ్యి మీద నెయ్యి ఉండటంతో మంటల ఉధృతి పెరిగింది. అదే సమయంలో శ్రీకాంత్ భార్య మానస సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉయ్యాలలో ఉన్న 10నెలల బాబును, రెండుసంవత్సరాల పాపను తీసుకుని బయటకు పరుగెత్తింది. మానస కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పటానికి ప్రయత్నించారు. నేలకొండపల్లి నుంచి ఫైర్‌ఇంజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. దాదాపు రూ.60 వేల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

'కిట్స్'లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

ఖమ్మం రూరల్, జనవరి 5: ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ పరిధిలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంఎన్‌సీ టెక్ సపోర్టు కంపెనీ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈ ప్లేస్‌మెంట్స్‌లో 35 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి, ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అయూత ధర్మదీక్షకు భారీగా తరలిరావాలి'

తిరుమలాయపాలెం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగించే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత దర్మదీక్షను జయప్రదం చేయాలని సీపీఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలాయపాలెం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు నష్టం చేకూర్చే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ దర్మదీక్షకు భారీగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామినేని రాంప్రసాద్, జిల్లా కార్యదర్శులు మన్నె గురుమూర్తి, కిరణ్‌కుమార్, వెంకటరమణ, శ్రీనివాస్, సుధీర్, రేణుక, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్‌ప్లాంట్, బేంచీలు అందజేత


మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌బాబు

ఖమ్మం రూరల్, జనవరి 5: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేట కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ స్తంభాద్రి ఆధ్వర్యంలో రూ. 5 లక్షల విలువచేసే వాటర్ ప్లాంట్, బల్లలు, డిజిటల్ క్లాసురూమ్ తదితర వాటిని శుక్రవారం అందజేశారు. వాటిని రోటరీ మాజీ గవర్నర్ డాక్టర్ శరత్‌బాబు చేతులమీదుగా పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శరత్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనమేరకు పాఠశాలకు 70 బల్లలు, ఆర్‌వో వాటర్ ప్లాంటు, డిజిటల్ క్లాస్‌రూమ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, హ్యాండ్ వాష్‌బేషన్‌లను అందించడం జరిగిందన్నారు. పాఠశాలలోని విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. సామాగ్రి అందించిన దాత బోజడ్ల ప్రభాకరరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళీ, జంగం భాస్కర్, సక్కుబాయి, రోటరీ ప్రముఖులు బోజడ్ల సత్యం, జనార్ధన్‌రావు, యుగంధర్, రామారావు, సత్యనారాయణ, వైద్యనాధ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోస్టార్టర్లు తొలగించండి: వ్యవసాయాధికారులు

నేలకొండపల్లి,జనవరి,5: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్న నేపధ్యంలో, రైతులు మోటార్లకు బిగించిన ఆటో స్టార్టర్లను తొలగించాలని వ్యవసాయ శాఖాధికారులు కోరారు. శుక్రవారం ఏఈవోలు మండలంలోని రాజేశ్వరపురం, ఆరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండల్లో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు వెంకటేష్, దుర్గా భవానిరైతులు పోలంపల్లి ఉపేందర్, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, గోరెంట్ల కృష్ణయ్య, వెంకయ్య, కొడాలి రాజగోపాలరావు, మీసా నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, జనవరి 5: సాగుకు 24గంటల విద్యుత్ ఇస్తున్నందున రైతులు ఆటో స్టార్టర్లను తొలగించాలని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మద్దినేని మధు కోరారు. శుక్రవారం మండలంలోని బీరోలు, తిరుమలాయపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఆటో స్టార్టర్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు అప్పారావు, ఎం. బాలకృష్ణ, ఎం. గణేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆరెంపులలో సిటిజన్ ఫోరం ఏర్పాటు

ఖమ్మం రూరల్, జనవరి 5: జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో సిటిజన్ ఫోరం గ్రామ కమిటీని శుక్రవారం జిల్లా జైలర్ శ్రీధర్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛభారత్, హరితహారం, సంపూర్ణ అక్షరాస్యత, సాంఘీక దురాచారాలు రూపుమాపడం, చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడం కమిటీ బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ కన్వీనర్ బి. జితేందర్, కృష్ణ, నారాయణ, వీరబాబు, నాగరాజు, సోందుమియా, శంకర్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, జిల్లా జైలు సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో బైపాస్ పనులు ప్రారంభం

భూ రికార్డులు ప్రక్షాళన పూర్తికావచ్చింది • జేసీ వినయ్‌కృష్ణారెడ్డి

నేలకొండపల్లి, జనవరి, 5: కోదాడనుంచి కొరివి జాతీయ రహదారికి సంబంధించిన బైపాస్ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు ఖమ్మం జేసీ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన జేసీ వీఆర్వోల సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సోమవారం నుంచి బాధిత రైతులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించి వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా బైపాస్‌రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇటీవల వరకు జరిగిన భూప్రక్షాళన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిశీలన పూర్తికావచ్చినట్లు చెప్పారు. పనులు వేగంగా జరుగుతున్నట్లు జసీ వినయ్‌కృష్ణారెడ్డి చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జేసీ వినయ్‌కృష్ణారెడ్డి

వీఆర్ఏలకు రక్షణ కల్పించాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు • హంతకులను ఆరెస్టు చేయాలి

నేలకొండపల్లి, జనవరి 5: విధుల నిర్వహణలో గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్‌ఏ)కు రక్షణ కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం వీఆర్ఏల సమస్యలపై తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇసుక ట్రాక్టర్లను అడ్డుకోవటానికి వెళ్లిన కామారెడ్డి జిల్లా, పిట్లం మండలం, కారెగాం గ్రామ వీఆర్‌ఏ సాయిలును ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయటం దారుణమన్నారు. విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌ఏలకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. షేక్.తాజ్‌బాబా, ఆదినారాయణ, కోటయ్య, వీరయ్య, నారాయణ, రామకృష్ణ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం